

## పోచంపల్లి చేనేత వస్త్రాలకు అరుదైన గౌరవం

మిస్సెస్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఫైనల్ పోటీలలో చేనేత వస్త్రాలలో ఆకట్టుకున్న ఫైనలిస్టులు

9లో...


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 26, సెప్టెంబర్ 2023 16 పేజీలు




# బీసీల ఐక్యతా రాగం!



- కాంగ్రెస్ అధిష్టానానికి విన్నవించనున్న నాయకులు
- టిక్కెటుకై ఢిల్లీలో మకాం వేసిన నాయకులు

## కోరిన సీట్లు ఇచ్చేనా

ప్రభాతవార్త సూర్యాపేట : జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు బిసిలకు సముచితప్రాధాన్యత కల్పించాలని బీసీ కాంగ్రెస్ నాయకులు మంచి పట్టు మీద ఉన్నారు. ఐక్యత రాగం పలుకుతున్నారు. అడిగిన సీట్లు ఇచ్చేంతవరకు అధిష్టానంపై ఒత్తిడి తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. రాష్ట్రంలో 60 శాతం జనాభా కలిగిన బిసిలకు జనాభాకనుగుణంగా సీట్లు ఇవ్వకపోతే ఊరుకునేది లేదంటున్నారు. ఈ నెల 24న హైద్రాబాద్ గాంధీభవన్‌లో జరిగిన బిసి నాయకుల సమావేశంలో జనాభాకనుగుణంగా రాష్ట్రంలో 34 సీట్లు కేటాయించాలని పార్టీ అధిష్టానానికి అడిగేందుకు సిద్ధమవుతున్నారు

వివరాలు 2లో..





అవస్థల పాలవుతున్న పల్లె ప్రజానీకం

చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

# ఇంకెన్నాళ్ళు జాప్యం

గుండాల, ప్రభాతవార్త : రేషన్ డీలర్ల నియామకం అంతులేని జాప్యం జరుగుతుండడంతో పల్లె ప్రజానీకం అవస్థల పాలవుతున్నారు. ఇంచార్జ్ రేషన్ డీలర్లతో వినియోగదారులు రేషన్ సరుకులు పొందడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలుస్తుంది. ఇటీవల ఖాళీ అయిన రేషన్ డీలర్ల స్థానంలో నూతన డీలర్ల నియామకానికి నోటిఫికేషన్ ఇచ్చి నెలలు గడిచిపోతున్నా నియామక ప్రక్రియ ముందుకు సాగడం లేదు. ఇదిలా ఉంటే మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో నిలువ నీడ లేని నిరుపేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేసేందుకు రూపకల్పన చేసిన రేషన్ షాపుల్లో ఏళ్ళు తరబడి నుండి ఇంచార్జ్ రేషన్ డీలర్లతోనే కాలం వెల్లదీస్తున్నారు.

2లో..

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

రూ.1.2లక్షల ఆస్తిల నష్టం



2లో..

## యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆసక్తిగా మారుతున్న రాజకీయాలు

- కుంభం ఇంటికి చేరుకున్న పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి
- భువనగిరి కాంగ్రెస్ టికెట్ నీకే : రేవంత్‌రెడ్డి హామీ
- సొంత గూటికి చేరుకోనున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

వివరాలు 2లో..





# బీసీల ఐక్యతారాగం!

మొదటి పేజీ తరువాయి

ముందుగా రాష్ట్రంలో 119 స్థానాలకు గాను 70 సీట్లు ఖరారు చేసేందుకు కాంగ్రెస్ సెంట్రల్ ఎన్నికల కమిటీ నిర్ణయించింది. మూడు, నాలుగు రోజుల్లో ఖరారైన అభ్యర్థుల జాబితాను ప్రకటించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు ఢిల్లీ వెళ్లి పార్టీ అధిష్టానాన్ని సెంట్రల్ ఎన్నికల కమిటీ సభ్యులను కలిసి తమ డిమాండ్‌ను లిఖితపూర్వకంగా అందచేసేందుకు కాంగ్రెస్ బిసి నాయకులు సిద్ధమవుతున్నారు. అభ్యర్థుల గెలుపు ఓటములలో ప్రధాన భూమిక వహిస్తున్న బిసిలకు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోతే రాజీ పడే ప్రసక్తే లేదంటున్నారు. ప్రతిసారి ఎన్నికల్లో బీసీలు మోసపోతున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ స్థానాలుండగా ఒక్క బిసిలకే 34 సీట్లు ఇవ్వడం సాధ్యపడుతుందా అనేది పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశమైంది. ప్రతి నియోజకవర్గంలో బిసిల ప్రాబల్యం ఉంది.

జనాభాలో చూసిన ఓట్ల శాతాన్ని పరిశీఇంచగా వారు ముందు వరుసలోనే ఉన్నారు. ఈ క్రమంలోనే బిసిలు తమకు సీట్లు కేటాయించాలని పట్టుపట్టారు. బిసిలకు ప్రాధాన్యతను కల్పించకపోతే అసమ్మతి గళం విప్పుతారేమోనని పార్టీ అధిష్టానం ఆలోచిస్తుంది. సమస్యను సున్నితంగా పరిష్కరించాలని ఆలోచనకు వచ్చారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాల్లో టికెట్ల కోసం కాంగ్రెస్ నుంచి 130 మంది దరఖాస్తులు చేసుకున్న సంగతి తెలిసిందే. ఇందులో ఎక్కువ మంది బీసీలు ఉన్నారు. 70 మందితో కాంగ్రెస్‌జాబితా సిద్ధమైనట్లు తెలియడంతో కొందరు ఆశావాహులు ఢిల్లీలో మకాం వేశారు. సెంట్రల్ ఎన్నికల కమిటీ సభ్యులను ప్రసన్నం చేసుకుంటున్నారు. తమకున్న పరిచయాలతో టికెట్లు దక్కించుకునేందుకు ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. ఇదిలా ఉండగా బిసి నాయకులు తమ ప్రయత్నాలు చేసుకుంటూనే అందరిని కలుపుకొని ఢిల్లీ వెళ్లి సోనియాగాంధీ, మల్లికార్జున్‌ఖర్గే, రాహుల్‌గాంధీలను కలిసి తమ డిమాండ్లను విన్నవించనున్నారు. పిసిసి అధ్యక్షుడు ముందు కూడా తమ సమస్యను ఉంచుతామంటున్నారు.

బీసీ అభ్యర్థులకు టికెట్లు కేటాయిస్తే అందరు ఐక్యంగా పని చేసి గెలిపించుకుంటామని పార్టీ అధిష్టానానికి హామీ ఇచ్చేందుకు నాయకులు సిద్ధమయ్యారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పార్టీ పదవుల్లో, నామినేటేడ్ పదవుల్లో కూడా బిసిలకు సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని కోరనున్నారు. కాంగ్రెస్ బీసీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోతే అసమ్మతి వాదులు పెరిగే అవకాశముంటుంది. ఇప్పటికే పలు రాజకీయ పార్టీల్లో టికెట్లు ఇవ్వకపోతే భవిష్యత్ కార్యాచరణపై ప్రణాళిక రూపొందిస్తున్నారు. ఏ పార్టీ తీర్థం పుచ్చుకోవాలో నని పార్టీ మారే ముందు ఆయా పార్టీల అధిష్టానాల నుంచి గట్టి హామీలు తీసుకొని పార్టీల్లో చేరాలని వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు.

టికెట్ రాదని నిర్ణయానికి వచ్చిన వారు మాత్రం పార్టీ మారేందుకే ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు టికెట్లు ఖరారు చేయగానే ఆశించి భంగపడ్డ ఆశావాహులు అనుకూలమైన పార్టీలో చేరేందుకు నిర్ణయించుకున్నారు. మున్ముందు వివిధ పార్టీలలో చేరికలు భారీగా ఉండే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఇదిలా ఉండగా రాష్ట్రంలో 34 సీట్లు ఇవ్వాలని బిసిలు కోరుతున్న క్రమంలో వామపక్షాలతో కాంగ్రెస్ పొత్తు కుదరడం కష్టసాధ్యమే. బిసిలను వదులుకుంటే సదరు లోటును వామపక్షాలు భర్తీ చేస్తాయా అనేది ప్రశ్నార్థకం. ఈ క్రమంలో కాంగ్రెస్ అధిష్టానం ఏమి చేయనుందో వేచి చూడాలి. రెండు మూడు రోజుల్లో స్పష్టత రానుంది.

# ఇంకెన్నాళ్ళు జాప్యం

మొదటి పేజీ తరువాయి

ఇదిలా ఉంటే గత పాలకులు నిరుపేదలకు అందుబాటులోనే కావాల్సిన సరుకులన్ని మార్కెట్ రేట్ కంటే తక్కువకు రేషన్ డీలర్‌ల ద్వారా పంపిణీ జరిగేది. ప్రస్తుత రేషన్ షాపుల ద్వారా కేవలం రేషన్ బియ్యం మాత్రమే పంపిణీ జరుగుతుంది. ఇంచార్జ్ రేషన్ డీలర్‌లతో వినియోగదారులకు సకాలంలో రేషన్ బియ్యాన్ని సరఫరా చేయలేకపోతున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. ఇదిలా ఉండగా గతంలో రేషన్ డీలర్‌లుగా విధులు నిర్వహించి చనిపోయిన సంఘటనలు అనేక మంది ఉన్నాయి. ఇటువంటి సందర్భంలో వారి వారసత్వంగా ఉన్న కుటుంబసభ్యుల్లో ఒకరికి నియామకపత్రాలు అందజేయాల్సి ఉంది. అందుకు 10వ తరగతి ఖచ్చితంగా ఉత్తీర్ణథ కావాల్సి ఉండాల్సిందే. గత కొన్ని సంవత్సరాలుగా రేషన్ డీలర్ నిలిచిపోవడంతో ఇంచార్జ్ రేషన్ డీలర్‌లతోనే అధికారులు నెట్టకొస్తున్నారు. ఫలితంగా అటు రేషన్ డీలర్‌లు, ఇటు వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కొంతమంది రేషన్ డీలర్‌లు వయోభారం మీద పడి తాము రేషన్ షానులను నిర్వహించలేవని, స్వచ్ఛందంగా రాజీనామాన చేసిన సంఘటనలు సైతం ఉన్నాయి. ఇటువంటి రేషన్ షాపులు సైతం ఇంచార్జ్ డీలర్‌లతోనే కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉండగా పరిపాలన సౌలభ్యంలో భాగంగా ఆవాస గ్రామాలను, తండాలను నూతన గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఏండ్లు గడిచిపోతున్నా నూతన గ్రామపంచాయతీలుగా గుర్తించబడిన ఆవాస గ్రామాల్లో ఇటీవల నూతనంగా 34 రేషన్ షాపులను ఏర్పాటు చేసినా నేటికి రేషన్ డీలర్‌ల నియామకం జరగలేదు. ఫలితంగా పాత రేషన్ డీలర్‌లే నెలల కొన్ని రోజులు వచ్చి సదరు నూతన గ్రామపంచాయతీలుగా రూపుదిద్దుకున్న గ్రామాల్లో రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయాల్సిన దుస్థితి నెలకొంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో సుమారుగా 247 రేషన్ షాపు డీలర్‌లు ఖాళీగా ఉండడంతో గత కొన్ని సంవత్సరాలుగా ఇంచార్జ్ డీలర్‌లతోనే సంబంధిత అధికారులు రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయిస్తున్నట్లు తెలుస్తోంది. వాస్తవంగా ఈ గ్రామాల్లో అయితే రేషన్ డీలర్ పోస్టులు ఖాళీలు అయితే తక్షణమే నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేయాలని సివిల్‌సప్లై అధికారులు సంబంధిత అధికారులను లిఖితపూర్వంగా వివరాలను పంపించడం జరిగింది. ఖాళీ అయిన రేషన్ డీలర్‌ల నియామకానికి ఆర్డీవోలు నోటిఫికేషన్ జారీ చేసి నెలలు గడిచిపోతున్నాయి. తప్ప డీలర్‌ల నియామక ప్రక్రియ పూర్తి కాలేదు. గత కొన్ని సంవత్సరాలుగా జిల్లాలో ఖాళీలను భర్తీ చేయకపోతుండడంతో సుమారు 95 రేషన్ షాపులు ఇంచార్జ్ రేషన్ డీలర్‌లతోనే సాగుతున్నట్లు తెలుస్తుంది. కాగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 515 రేషన్ షాపుల ద్వారా 2,16,942 రేషన్ కార్డు లబ్ధిదారులకు బియ్యం జరుగుతుంది. సుమారు 6,60,890 రేషన్ కార్డు లబ్ధిదారులకు బియ్యం పంపిణీ జరుగుతుంది. ఇప్పటికైనా రేషన్ డీలర్‌ల నియామకంలో జరుగుతున్న అంతులేని జాప్యాన్ని నివారించి నెలవారీగా సకాలంలో రేషన్ సరుకులను ఏ మేరకు పంపిణీ చేయిస్తారో వేచి చూడాల్సిందే.

# యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆసక్తిగా మారుతున్న రాజకీయాలు



**భువనగిరి, ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేసి ఇటీవలనే ముఖ్యమంత్రి కేసిఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి తిరిగి సొంత గూడు అయిన కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధమయ్యారు. ఆయనను పార్టీలో చేర్చుకోడానికి టీపీసీసీ ఛీఫ్ రేవంత్‌రెడ్డి స్వయంగా హైద్రాబాద్‌లోని అనిల్‌కుమార్‌రెడ్డి ఇంటికి చేరుకుని చర్చలు జరిపారు. భువనగిరి అసెంబ్లీ కాంగ్రెస్ టిక్కెట్ ఆయనకు ఇస్తున్నట్లుగా రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చినట్లుగా తెలిసింది. అనిల్‌కుమార్‌రెడ్డి చేరిన నాటి నుండి ఆ పార్టీలో ఆయన తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి వస్తారని అందరూ ఊహించిన విధంగానే పరిణామాలు జరుగుతున్నాయి. జూలై 24వ తేదీ ప్రగతిభవన్‌లో కేసిఆర్ చేతులమీదుగా కండువా కప్పుకుని టీఆర్ఎస్‌లో చేరిన రెండు నెలల అనంతరం కండువా మార్చి మూడు రంగుల కాంగ్రెస్ కండువాను మార్చుకోనున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరడం దాదాపు ఖరారు అయ్యింది. ఇక అధికారికంగా రాహూల్‌గాంధీ లేదా రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ సమక్షంలో చేరడానికి రంగం సిద్ధం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి అనిల్‌కుమార్‌రెడ్డి ఇంటికి చేరుకుని చర్చలు జరిపి కాంగ్రెస్‌కు ఆహ్వానిస్తున్న నేపథ్యంలో తిరిగి అనిల్ కాంగ్రెస్ గూటికి చేరుతున్న కారణంగా భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలు, ఆయన అభిమానులు బాణాసంచా పేల్చి సంబురాలు జరుపుకుంటున్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ కోసం ఆశించిన వారంతా కూడా అనిల్‌కుమార్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి స్వాగతిస్తున్నట్లు ప్రకటించారు.



# షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

## రూ.1.2లక్షల ఆస్తిల నష్టం



**మోటకొండూర్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఇక్కుర్తి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఓర్సు ఉప్పలయ్య తండ్రి మల్లయ్య ఇల్లు ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ వల్ల సోమవారం కాలిపోయింది. వివరాలలోకి వెళితే .. సర్పంచ్ చామకూరు అమరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు సమాచారం ఇవ్వడంతో వెంటనే ఫైర్ స్టేషన్‌కు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి ఫైర్ ఇంజన్‌తో సిబ్బంది చేరుకుని మంటలను ఆర్పి వేశారు. అప్పటికే ఇంట్లోని విలువైన వస్తువులు మొదలగు సామాన్లు పూర్తిగా కాలిపోయాయి. ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఇంట్లో మంటలు రావడంతో ఈ ప్రమాదం సంబవించిందని తెలిపారు. సుమారు ఒక లక్ష ఇరవై వేల రూపాయల వరకు ఆస్తినష్టం జరిగిందని అన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# టీఎస్పీఎస్సీ బోర్డును రద్దు చేయాలి

**గుండాల, ప్రభాతవార్త :** గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షల రద్దుకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ సమీషన్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన బాధ్యత వహించి బోర్డు చైర్మన్‌ను పదవి నుండి తొలగించి బోర్డును ప్రక్షాళన చేయాలని సీపీయం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఇప్పటికే రెండుసార్లు గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహించిన అనంతరం రద్దు కావడంతో విద్యావంతులైన నిరుద్యోగ యువత దిక్కుతోచని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తుశుద్ధి ఉన్నా వెంటనే టీఎస్పీఎస్సీ బోర్డు చైర్మన్‌ను పదవి నుండి తొలగించి నూతన పాలక వర్గాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. టీఎస్పీఎస్సీ పదే పదే నిర్లక్ష్యంగా పరీక్షలు నిర్వహించడం వల్ల పద నిరుద్యోగ యువత తమ జీవితాలను నాశనం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అభ్యర్థులు గ్రామాల నుండి పట్టణ ప్రాంతాలకు వచ్చి కోచింగ్ ఫీజులు, హాస్టల్ ఫీజులు పూర్తిగా తల్లిదండ్రుల మీద ఆధారపడి విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# కుంభం సొంత గూటికి చేరడం పట్ల హర్షం

## వలిగొండలో కుంభం అభిమానులు సంబురాలు



**వలిగొండ, ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఇటీవల ఎంపీ కోమటిరెడ్డితో పార్టీలో పడక ఇటీవల ముఖ్యమంత్రి కేసిఆర్ సమక్షంలో చేరిన విషయం విధితమే. మళ్ళీ సొంత గూటికి వస్తున్నాడన్న సమాచారంతో వలిగొండ పట్టణంలో కుంభం అభిమానులు సంబురాలు నిర్వహించారు. అభిమానుల కోరిక మేరకు కార్యకర్తల ఒత్తిడితో పార్టీలోకి రానున్నారన్న సమాచారంతో సంబురాలు జరుపుతున్నారు. సోమవారం సాయంత్రం కుంభం ఇంటికి భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రేవంత్‌రెడ్డిలు పార్టీలోకి ఆహ్వానించారన్న సమాచారంతో మండల వ్యాప్తంగా కుంభం అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు.

## అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినప్పుడే నిజమైన అభివృద్ధి : ఎంపిపి సుధాకర్‌గౌడ్

బీబీనగర్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినప్పుడే నిజమైన అభివృద్ధి జరిగినట్లు అవుతుందని ఎంపిపి యర్కల సుదాకర్‌గౌడ్ అన్నారు. మండల పరిషత్ కార్యా లయంలో సోమవారం ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పనులు పూర్తి చేయాలని సూచించారు. ఎయిమ్స్ హాస్పత్రిలో ఉద్యోగాల పేరిట డబ్బులు వసూలు చేస్తున్నారని ఎంపిటిసిలు గోళి నరేందర్‌రెడ్డి, టంటం భార్గవ్‌లు సభ దృష్టికి తీసుకు వచ్చారు. సెక్యూరిటీ, హౌస్ కీపింగ్ పోస్టులకు రూ.లక్షలు వసూలు చేస్తున్నా రన్నారు. స్థానికులకు అవకాశం కల్పించడం లేదన్నారు. ఆస్పత్రిలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ఆస ్పత్రి వర్గాలు నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్నారన్నారు. ఆస్పరతిలో చెత్తా చెదారంతో పాటు సర్జికల్ వ్యర్థాలు ఎక్కడ వేస్తున్నారో తెలియడం లేదన్నారు. దీనిపై ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ స్పందించి విషయం తమ దృష్టికి కదూఆ వచ్చిందని, గతంలో ఎయిమ్స్ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఉద్యోగాల పేరిట డబ్బులు వసూలు చేయడం సిగ్గుచేటు అని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.వేల కోట్లు విలువ గల భూములను రాష్ట్ర ప్రభుత్వం ఎయిమ్స్‌కు అప్పగించినా ఫలితం



లేకుండా పోయిందన్నారు. ఈ విషయాలపై ప్రభుత్వం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. ఈ విషయంపై సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. పెద్ద పలుగు తండా పరిధిలోని సర్వే నెం. 44లో అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని సర్పంచు కోరారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ శ్రీవాణి, వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, ఎంఇఒ నాగవర్ధన్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మంచాల రవికుమార్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు గోరుకంటి బాలచందర్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా సహస్ర దీపోత్సవ వేడుకలు

చౌటుప్పల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



చౌటుప్పల్ కాంప్లెక్స్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం సహస్ర దిపోత్సవ వేడుకలను కన్నుల పండుగగా నిర్వ హించారు. ఉత్సవాలకు ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పాల్గొని ప్రారంభించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, గట్టుప్పల్ సర్పంచు ఇడెం రోజా, డాఃశ్వేతా ప్రియాంక, ఇడెం కైలాసం, గోశిక కరుణాకర్, గోశిక సుమతి, బద్దం లింగారెడ్డి, మసనం యాదగిరి, గోళి యాదగిరి, గోశిక పాండు, దొంత మల్లేశం, విష్ణు, లక్ష్మయ్య, రవ్వ విజయ్, కావలి మహేందర్, వనిత, శాంతి, సుమతి, కొండ యాదగిరి, పొట్టబత్తిని రవి, సత్యనారాయణ, గంజి రవి తదితరులున్నారు. అదే విధంగా వినాయక నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, రాంనగర్‌లోని శాంతి యూత్ ఆద్వర్యంలో గణపతి మండపం వద్ద అన్న దానం నిర్వహించారు. వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు సుత్తాన్ రాజు, పోలోజు శ్రీధర్‌బాబు, తాడూరి శిరీష పరమేష్, బాబా షరీఫ్, కాలనీ ప్రతినిధులు కానుగు నర్సింహా, ఎవి.నర్సింహారావు, భిక్షపతి, దూడల రమేష్, శేఖర్, పాక చిరంజీవి, తదితరలున్నారు.

## క్రీడాకారులను వెలికి తీసేందుకు అటల, పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయిః ఎమ్మెల్యే భగత్

హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25ః

గ్రామీణ ప్రాంతాల్లో ఉండే క్రీడాకారులను వెలికి తీసేందుకు స్థానికంగా నిర్వహించే అటల, పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. సోమవారం హాలియాలోని నిర్మల ఉన్నత పాఠశాలలో మిర్యాలగూడ డివిజన్ స్థాయి 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అధ్వర్యంలో నోముల ఎన్ఎల్ పౌండేషన్ సౌజన్యంతో నిర్వహించిన క్రీడో త్సవాలలో పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లా డుతూ జిల్లా స్థాయితో పాటు రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులకు గ్రామీణ స్థాయిలో నిర్వహించే వేదికలే మొదటి మెట్టుగా ఉపయోగపడతాయాన్నరు. అంతకు ముందు జ్యోతిప్రజ్వలన చేసి క్రీడాకారులతో కలిసి కబడ్డీ ఆడి ఉత్సాహపరిచారు. అనంతరం ఎమ్మెల్యే భగత్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మార్కెట్ చైర్మన్‌లు జవ్వాజి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు నల్లబోతు వెంకటయ్య, ప్రసాద్‌నాయక్, రావుల లింగయ్య, డొనిమిక్, సురభి రాంబాబు, చెరుపల్లి ముత్యాలు, దోరేపల్లి వెంకన్న,



మాతంగి కాశయ్య, ఎమ్ఈవో రాములునాయక్, పీటీలు శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్, రత్నం, వహీద్, రాంబాబు, అన్వర్, వెంకటయ్య, వెంకటేశ్వర్లు, విద్యాసాగర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, యుగేందర్‌రెడ్డి, లక్ష్మయ్య, మనోహరి, శోభారాణి, దేవేందర్‌రెడ్డి, చందు, కరుణాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన యాత్రకు వెళ్లిన ట్రినిటీ విద్యార్థులు

చౌటుప్పల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త




చౌటుప్పల్‌లోని ట్రినిటీ విద్య సంస్థలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు సోమవారం ఇస్రో విజ్ఞాన విజ ్ఞన యాత్రకు బయలుదేరి వెళ్లారు. ఈ యాత్రలో విద్యార్థులు వారం రోజుల పాటు వివిధ ప్రదేశాలను సందర్శించి ఇస్రో ప్రయోగశాల వల్ల ఉపయోగాలు తదితరాలను వీక్షించడం జరుగుతుందని పాఠశాల చైర్మన్ కెవి.కృష్ణారావు, ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల తెలిపారు.

## మంత్రి సత్యవతి రాథోడ్ దిష్టిబొమ్మ దగ్ధం

హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25ః



శాంతియుతంగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సమస్యలు పరిష్కరించకుండా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ సచ్చిన తర్వాత బొంద ఖర్చులకు మాత్రమే పెంచుతామని మాట్లాడడం దారుణమని దానికి నిరసనగా మంత్రి దిష్టిబొమ్మను సోమవారం దగ్ధం చేశారు. ఈసందర్భంగా సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు మాట్లాడుతూ ఆగస్టు 18న చర్చలు జరిపి రిటైర్మెంట్ బెనిఫిట్స్ రెండు లక్షలు, ఆయాకు లక్ష రూపాయలని స్వయంగా మంత్రిగారే ప్రకటించి జీవోలో మాత్రం టీచర్‌కు లక్షల, ఆయాకు 50వేలు, బొంద ఖర్చులకు పెంచుతామని చెప్పడం అంగన్‌వాడీలను తీవ్ర ఆగ్రహానికి గురి చేసింద న్నారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు బహుజన సమాజ్ పార్టీ అంగన్‌వాడీల సమ్మెకు మద్దతు తెలిపారు. మద్దతు తెలిపిన వారిలో అదిమళ్ల వెంకటేష్, బత్తుల ప్రసాద్, ముదిగొండ వెంకటేశ్వర్లు, రేపాక నర్సింహా, బైరాగి విజయ, కొమ్ము రమేష్, కుక్కముడి ముత్యాలు, మధు ఉన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు అంబటి మనెమ్మ, సీఐటీయు నాయకులు పొదిల వెంకన్న, సుగుణమ్మ, యాదమ్మ, పార్విన్, వసుందర, శాంతి, శారద, రజిత, నీల, ఉమా, సుధా, అరుణ, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్స్‌కు కనీస వేతనం రూ. 18వేలు ఇవ్వాలి

### తిప్పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు నరవదిక సమ్మె

**తిప్పర్తి, సెప్టెంబర్ 25,ప్రభాతవార్త:** ఆశావర్కర్స్‌కు కనీస వేతనం రూ.18వేలు నిర్ణయించి అర్హులైన వారికి సెకండ్ ఏఎన్ఎంలుగా ప్రమోషన్లు కల్పించాలని సిఐటియు తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ ఆశవర్కర్స్ యూనియన్ (సిఐటియు) యూనియన్ ఆధ్వర్యంలో తిప్పర్తి మండల పిహెచ్‌సి ముందు ఆశా వర్కర్ల నిరవదిక సమ్మెను గణేష్ ప్రారంభించి మాట్లాడుతూ ఆశవర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీగా పోరాటాలు నిర్వహించిన ప్రభుత్వం స్పందించకపోవడంతో ఈ రోజు నుండి ఆశాలు సమ్మెకు రావడం జరిగిందని వెంటనే ప్రభుత్వం స్పందించి వారి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ధరలకు అనుగుణంగా ఇస్తున్న పారితోషకాలను రూ.18వేలకు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలని పారితోషకం లేని అధనపు పనులు ఆశాలతో చేయించకూడదని, ఆశలకు పని భారం తగ్గించాలని పెండింగ్‌లో ఉన్న కరోనా రిస్క్ అలవెన్స్ బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. హెల్త్‌కార్డులు ఇవ్వాలని ఆశాలకు జాబ్‌కార్డు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మన్నెం భిక్షం సిఐటియు మండల నాయకురాలు మంత్రాల మంగమ్మ, ఆశ వర్కర్స్ యూనియన్ తిప్పర్తి మండల అధ్యక్ష కార్యదర్శులు టి.పార్వతమ్మ, గాదరి పూలమ్మ, నిర్మల బిక్షవమ్మ, ఎల్లమ్మ, మల్లేశ్వరి, దుర్గా, వసంత శైలజ, రేణుక, పుష్ప, విజయ, నాగమ్మ, రాజేశ్వరి, నీలమ్మ, సైదమ్మ, వెంకటమ్మ, జ్యోతి, పద్మ, చంద్రకళ, రుద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



## మర్రికుంటలో ఇరువర్గాల మధ్య ఘర్షణ - కేసు నమోదు

### - సర్పంచు కుమారుడికి గాయాలు

గరిడేపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని మర్రికుంట గ్రామంలో ఆదివారం రాత్రి ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో గ్రామ సర్పంచు కుమారుడు అశోక్‌కు గాయాలయ్యాయి. గాయపడిన అశోక్‌ను చికిత్సకోసం సూర్యాపేట ఆసుపత్రికి తరలించినట్లు గరిడేపల్లి ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపారు. గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద జరిగిన అన్నదానం కార్యక్రమానికి కొంతమందిని పిలవకుండ అవమానించారనే విషయంపై చిన్న గొడవ జరిగి అదికాస్త చిలికి చిలికి పెద్దదిగా మారి ఇరు వర్గాల మధ్య ఘర్షణకు దారితీసినట్లు తెలిసింది. జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గరిడేపల్లి ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపారు. ప్రస్తుతం గ్రామంలో ప్రశాంత వాతవరణమే ఉందని ఎలాంటి గొడవలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ప్రజలకు అందుబాటులో ఉచిత వైద్యం : ఎమ్మెల్యే బొల్లంమల్లయ్యయాదవ్

*నడిగూడెం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*

పల్లె దవాఖానాలతో ప్రజల ముంగిటకు ఉచితవైద్యం అందుబాటులోకి వచ్చిందని ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం పూర్తి భరోసా ఇస్తుందని కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి తెచ్చినట్లు కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మండలకేంద్రమైన నడిగూడెం, వేణుగోపాలపురం గ్రామాల్లో సోమవారం పల్లెదవాఖానాలను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. పేదలకు అందని ద్రాక్షగా ప్రైవేట్ కార్పొరేట్ వైద్యం ఉన్న తరుణంలో తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పల్లె ముంగిటకు వైద్యం వచ్చిందని పేర్కొన్నారు. పల్లె, బస్తీ దవాఖానాలను ఏర్పాటు



చేసి ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఆశ, ఆరోగ్య కార్యకర్తలు వైద్యులు ఇంటింటికి తిరిగి వ్యాధులు సోకకుండా ప్రజలకు వైద్యం అందిస్తూ ఆరోగ్యానికి భరోసా కల్పిస్తుందన్నారు. పెద్ద వ్యాధులకు కార్పొరేట్ వైద్యం చేయించుకుంటే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నిధులు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజల ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకుంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పల్లె దవాఖానాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి యాతాకుల జ్యోతి మధుబాబు, సర్పంచిలు గడ్డం నాగలక్ష్మిమల్లేష యాదవ్, స్వరూపవెంకన్న, జిల్లా వైద్య శాఖాధికారి హర్షవర్ధన్, ప్రోగ్రాం ఆఫీసర్ కళ్యాణ్‌చక్రవర్తి, డాక్టర్లు లక్ష్మిప్రసన్న, హరినాథ్, హక్యానాయక్, రాధ, మహేశ్వరి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కోదాడ వార్త

## రోడ్లు మరమ్మతులు జరిపించాలని నిరసన

*నడిగూడెం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*



మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రహదారులు అధ్వాన్నంగా ఉన్నందున మరమ్మతులు జరపించాలని డిమాండ్ చేస్తూ మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఏపూరి సుధీర్ ఆధ్వర్యంలో సోమవారం ప్రధాన రహదారిపై నీళ్లగుంతలో కూర్చొని నిరసన తెలిపారు. వేణుగోపాలపురం నుంచి రామచంద్రాపురం వెళ్లే ప్రధాన రహదారిపై ప్రమాదకరంగా గుంతలు ఉండడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని వర్షపు నీరు గుంటల్లో నిల్వ ఉండడంతో జనం ఇబ్బందులు పడుతున్నారని సుధీర్ ఆరోపించారు. విద్యార్థులతో కలిసి కొంత సేపు రాస్తారోకో చేశారు. నడిగూడెం గ్రామపంచాయతీ వద్ద ప్రధాన రహదారిపై పెద్ద గుంతలు ఏర్పడి రాకపోకలకు ఇబ్బందిగా మారినందున రోడ్డు మరమ్మతులు జరిపించి రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. వేణుగోపాలపురం వెళ్లే రహదారి మరమ్మతులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమయ్య, గోవర్ధన్, చిరంజీవి, ప్రవీణ్, రమేష్, శ్రీను, సురేష్, లక్ష్మయ్య, గోపాల్, అంజయ్య, విజయ్, చారి, వంశీ, శ్రీకాంత్, మహేష్, మదు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభివృద్ధికి పాటుపడాలి: ఆర్.సి.ఒ

*నడిగూడెం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*

స్థానిక సాంఘీకసంక్షేమ గురుకుల పాఠశాలను సోమవారం నల్లగొండ రీజనల్ కోఆర్డినేటింగ్ అధికారిణి (ఆర్‌సిఒ) అరుణకుమారి తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను డార్మెటరీ డైనింగ్‌హాల్, మరుగుదొడ్లను, కార్యాలయ రికార్డులను తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు తమవంతు బాధ్యతను నిర్వర్తించాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున విద్యార్థుల ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎప్పటికప్పుడు హెల్త్‌చెకప్ చేయాలని కావాల్సిన మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పాఠశాలల ప్రహారీగోడ ఎత్తు పెంచేందుకు దెబ్బతిన్న చోట నిర్మాణం జరిపించేందుకు నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సంబంధిత శాఖ డిఈ,



ఎఈలతో కలిసి ఆర్‌సిఒ అరుణకుమారి ప్రహారీగోడను పరిశీలించారు. పాఠశాల క్యాంపస్‌లో సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని ఈ మేరకు సంబంధిత ఉన్నతాధికారులకు తెలియపర్చినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్‌సిఒ అరుణకుమారిని కొత్తగా సర్వీసు క్రమబద్దీకరించబడిన ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిహెచ్.ధనవిజయలక్ష్మి, వైస్‌ప్రిన్సిపాల్ ఎం.వసంత, రేణుక, వెంకటేశ్వర్లు, రజని, తదితరులు పాల్గొన్నారు.

# గణనాథులను దర్శించుకున్న ఎమ్మెల్యే భగత్

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 25:*



హాలియా మున్సిపాలిటీలోని 4,5,11 వార్డులలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన గణనాథులను సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ సోమవారం దర్శించుకున్నారు. ఈసందర్భంగా గణనాథుల వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం నిర్వాహాకులు ఎమ్మెల్యే భగత్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మార్కెట్ చైర్మన్‌లు జవ్వాజి వెంకటేశ్వర్లు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నల్లగొండ సుదాకర్, చెరుపల్లి ముత్యాలు, నల్లబోతు వెంకటయ్య, ప్రసాద్‌నాయక్, సురభి రాంబాబు, దొరేపల్లి వెంకటేశ్వర్లు, బాబోద్దీన్, పుల్లారెడ్డి, ప్రియాంక రాము, సుగురు నారాయణ, కరెంటు నారాయణ, కొండేటి అశోక్, జానకిరాములు, నరేష్, తిరుమలేష్, పులిమాల శంకర్, ముత్యాల జానయ్య, శివ, మదు, మణికంట, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# గణనాథులను దర్శించుకున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 25:*



హాలియా మున్సిపాలిటీలోని 6 వార్డులలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన గణనాథులను సాగర్ ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి సోమవారం దర్శించుకున్నారు. ఈసందర్భంగా గణనాథుల వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం నిర్వాహాకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్సీ కోటిరెడ్డిని నిర్వాహాకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజుయాదవ్, కొమ్మనబోయిన శేఖర్‌గౌడ్, వల్లపు వెంకన్న, కొమ్మనబోయిన జయమ్మ, ఎలకాని వెంకటేశ్వర్లు, సాగర్‌యాదవ్, శంకర్, కృష్ణయ్య, సురభి వెంకన్న, వెంకట్‌రెడ్డి, కిరన్, వేణుగోపాల్‌రెడ్డి, సయ్యద్, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు పతకాలు సాధించిన కిట్స్ విద్యార్థినులు

*కోదాడ రూరల్ ప్రభాతవార్త:*

హైదరాబాదులోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో జరిగిన షోటో ఖాన్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా నిర్వహించిన పోటీలలో స్థానిక కిడ్స్ మహిళా ఇంజనీరింగ్ కలాశాల డిప్లమా రెండవ సంవత్సరం విద్యార్థులు శైలజ అఖిల ధృతి ప్రణీతలు బంగారు పతకాన్ని సాధించినట్లు కళాశాల చైర్మన్ నీలా సత్మనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ కళాశాలలో విద్యతో పాటు ఇతర కార్యకలాపాలలో చురుకుగా ఉండే విధంగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ఎక్డమిక్ అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ, ఎకడమికన అడ్వైజర్ నాగార్జున రావు, ఏవో కృష్ణారావు, వివిధ విభాగాధిపతులు విద్యార్థినులను అభినందించారు.



# రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు డిపాజిట్లు గల్లంతు



*కోదాడ రూరల్ ప్రభాతవార్త:*

దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తూ రోల్ మోడల్‌గా నిలిచారని రాజ్యసభ సభ్యులు బుడుగు లింగయ్య యాదవ్ స్పష్టం చేశారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేసిన దార్శనికుడు సీఎం అని పేర్కొన్నారు. రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు డిపాజిట్లు గల్లంతవుతాయని పేర్కొన్నారు. రోజురోజుకు ఈ రెండు పార్టీలు ప్రజల మద్దతు కోల్పోతున్నాయని చెప్పారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రాంతీయ పార్టీ స్థాయికి దిగజారిందని, మోడీ పలన పట్ల ప్రజలు వ్యతిరేకతో ఉన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ సీట్లు ప్రకటించక ముందే రాష్ట్ర నాయకులు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి గాంధీభవన్‌లో తన్నుకునే చరిత్ర కాంగ్రెస్‌ది అని, రెండవ సారి నియోజకవర్గంలో గులాబీ జెండాను ఎగరవేసేందుకు ప్రజలు కంకణ బద్ధలై ఉన్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ రైతు బంధు సమితి కన్వీనర్ సుంకర అజయ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు వెంపటి మధు, ఇమ్రాన్, రషీద్, శ్రీనివాస్, ఈదుల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి అకర్షితులై పార్టీలో చేరిక: ఎమ్మెల్యే భగత్



హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25:
ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి అకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. సోమవారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గుర్రంపోడు మండలం మక్కపల్లి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు, బీజేపీ, కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే భగత్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల జీవితం లో వెలుగులు నింపాలనే లక్ష్యంతో సీఏం కేసీఆర్ ఏర్పాటు చేసిన అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే మీలాంటి నాయకత్వానికి మేమందరం అండగా ఉంటామంటూ పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు నారోజు వెంకటాచారి, నారుమళ్ల బిక్షమయ్య, విజయ్‌కుమార్, ప్రవీణ్‌లతో పాటు పలువురు పార్టీలో చేరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వజ్జ ధనుంజయ్, సర్పంచ్‌లు బుర్రి యాదయ్య, బాల మల్లయ్య, అనితసైదులు, నాయకులు వెలుగు శంకర్, కామర్ల రాములు, తరి రమేష్, వెంకటేష్, మల్లేష్, యాదయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 3వ వార్డులో అన్నదాన కార్యక్రమం

నాగార్జునసాగర్, సెప్టెంబర్ 25, (ప్రభాతవార్త):



నాగార్జునసాగర్ 3వ వార్డులో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కోటిరెడ్డి హాజరయ్యారు. పూజాకార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరితోపాటు బుసిరెడ్డి ఫౌండేషన్ అధ్యక్షులు బుసిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ మోహన్ శిరీష నాయక్ కౌన్సిలర్ రమేష్‌జి, కౌన్సిలర్ ఆదాసు విక్రమ్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుడిని దర్శించుకున్న నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ యంసి కోటిరెడ్డి

గుర్రంపోడ్, సెప్టెంబర్ 25,(ప్రభాతవార్త):



గుర్రంపోడ్ మండల కేంద్రంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బిసియూత్ ఆహ్వానం మేరకు సోమవారం నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యంసి కోటిరెడ్డి, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు నేతలతో కలిసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన మహాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు ఎమ్మెల్సీని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గాలి రవికుమార్ గౌడ్, గుర్రంపోడ్ సర్పంచ్ షేక్ సయ్యద్ మియా, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రావులపాటి భాస్కర్; చేపూరు సర్పంచ్ విజయ్ తానేదార్‌పల్లి సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, కాసారం సర్పంచ్ సైదులు, మండల రైతు బంధు సమితి కోఆర్డినేటర్ బల్గూరి నగేష్‌గౌడ్, మాజీ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గుండెబోయిన కిరణ్‌కుమార్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ లింగంపల్లి వెంకటయ్య, సీనియర్ నాయకులు చక్రపాణి గ్రామశాఖ అధ్యక్షులు రావుల సైదులు, నాయకులు భాష్పాక రమేష్ శ్రీను,కుంటిగొర్ల లింగయ్య యాదవ్, మర్రి భిక్షపతి యాదవ్, మారేపల్లి యాదయ్య,సాగర్ భరత్ గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు పలువురు నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెల్లరేషన్ కార్డులు ఇవ్వండి

నాగార్జునసాగర్, సెప్టెంబర్ 25, (ప్రభాతవార్త):



అర్హులైన ప్రతి పేదవారికి తెల్ల రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని నాగార్జునసాగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు బందారు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత కొంత కాలంగా తెల్లరేషన్ కార్డు ఇవ్వకపోవడంతో ఆరోగ్యశ్రీ, ప్రభుత్వ పథకాలు లబ్ది పొందడానికి అవకాశం లేకుండా పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి తెల్ల రేషన్ కార్డులు అందించాలని ఆయన కోరారు.

# కొయ్యలగూడెం సబ్‌స్టేషన్ ముట్టడి

చౌటుప్పల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ కొయ్యలగూడెం గ్రామ రైతులు సోమవారం సబ్‌స్టేషన్ ముట్టడి చేసి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు గుర్రం మోహన్‌రెడ్డి, పాటి మల్లారెడ్డి, పాటి పద్మారెడ్డి, గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, అల్మాసిపేట శంకరయ్య, రాసాల ఐలయ్య, జంగయ్య, స్వామి తదితరులున్నారు.

# టిఆర్ఎస్ కార్యకర్తలు ఏ పార్టీలో చేరలేదు

### ... శ్రీశైలం గౌడ్

చింతపల్లి ,25సెప్టెంబర్,(ప్రభాతవార్త):



ఏ ఒక్క బిఆర్ఎస్ కార్యకర్త ఏ ఇతర పార్టీలో చేరలేదని బిఆర్ఎస్ నాయకులు కుంభం శ్రీశైలం గౌడ్ అన్నారు.సోమవారం చింతపల్లి మండలం లోని కురుమేడు గ్రామంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి మాట్లా డుతూ ఆదివారం బిఆర్ఎస్ పార్టీనుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరినట్లు పేపర్లో ప్రకటనలు ఇవ్వడం సరికాదని అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుండి నేటివరకు సంక్షేమ పథకాలతో బిఆర్ఎస్ ముందుకు వెళుతుందన్నారు. ఇది తట్టుకోలేక ప్రతి పక్షపార్టీల నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. మూడో సారి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను గెలిపించి దేవరకొండ ఖిల్లాపై బిఆర్ఎస్ జెండా ఎగరవేయడం ఖాయం అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసే నాయకుడు ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయకమిటి సెంబర్ నాదిరి శ్రీశైలం, మైనార్టీ నాయకులు గౌస్ పాషా, పొగాకు చిన్న సోమప్ప, కురుమేటి భీమయ్య, లాల్ మహ్మద్, షంషుద్దీన్, పాలమోని యాదయయ్య, గౌని శ్రీకాంత్, ఎండి నసీరుద్దీన్,తదితరులు ఉన్నారు.

# త్వరితగతిన రేషన్ కార్డు కెవైసి అప్డేట్ చేసుకోవాలి

### ... ఎమ్మార్వో శంషొద్దిన్

చింతపల్లి ,25సెప్టెంబర్,(ప్రభాతవార్త):




రేషన్ కార్డు ఈ కెవైసి అప్డేట్ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని రేషన్ డీలర్లకు చింతపల్లి మండల ఎమ్మార్వో శంషొద్దిన్ ఆదేశాలు జారీ చేశారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ కార్డు ఈ కెవైసిపై రేషన్ డీలర్లకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ కుటుంబ యజమానితోపాటు కార్డులో పేరు ఉన్న ప్రతి ఒక్కరూ తమ పరిధిలోని రేషన్ దుకాణాలలో ఈ పాస్ యంత్రం ద్వారా తమ కెవైసీని అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియ కేవలం రేషన్ షాపుల్లోనే చేపట్టాలన్నారు. ఈ కెవైసి అప్డేట్ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని, రేషన్ కార్డులు కలిగిఉన్న అందరు లబ్దిదారులతో ఈ కెవైసి చేయించాలని ఆయన డీలర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ యాదయ్య, రెవెన్యూ సిబ్బంది , డీలర్లు,పాల్గొన్నారు.

# ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

### ...ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ ,25సెప్టెంబర్,(ప్రభాతవార్త):



ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిక సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరికలు జరుగుతున్నాయని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ మండలం చింతపబావి గ్రామానికి చెందిన 20మంది యువకులు ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు.సబ్బండ వర్గాల అభివృద్దే ధ్యేయంగా సిఎం కెసిఆర్ అనేక విప్లవాత్మక సంస్కరణలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి సలహాదారుడు మారుపాకుల సురేష్ గౌడ్, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టివిఎన్‌రెడ్డి, బొడ్డుపల్లి కృష్ణ, సయ్యద్ , తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన, జైలు తప్పదు

### ప్రమాదాల నివారణ లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలు శిక్ష తప్పదని ట్రాఫిక్ సిఐ బి.డానియెల్ కుమార్ హెచ్చరించారు. సోమవారం మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 09 మందిలో ఇద్దరు వ్యక్తులకు జైలు, ఇద్దరు వ్యక్తులలో ఒకరికి వారం రోజులు,మిగిలిన ఒక వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష మరియు జరిమానా మరియు మిగిలిన 09 మంది వ్యక్తులకు జరిమానా విధించారని వివరించారు. మొత్తం 9మందికి రూ.9వేలు జరిమానా విధించారని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలకు నిర్వహించడంతో పాటు రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐతో పాటు ట్రాఫిక్ సిబ్బంది ఉన్నారు.



# మండల్ కమీషన్ చైర్మన్ బిపి మండల్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

**- ముఖ్య అతిధిగా హాజరైన**

**శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి**

*నల్లగొండటౌన్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*

ఓబిసి రిజర్వేషన్ల పితామహుడు, మండల్ కమీషన్ చైర్మన్ బిపి మండల్ విగ్రహ ప్రతిష్టాపన కొరకు సోమవారం జిల్లా కేంద్రంలో భూమిపూజ కార్యక్రమ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి హాజరై భూమి పూజ నిర్వ హించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ బిసి ఉద్యోగ సంఘాల, బిసి సంఘాల వినతిమేరకు ఓబిసిలకు రిజర్వేషన్లు కల్పించిన బిపి మండల్ విగ్రహాన్ని నల్లగొండ జిల్లా కేంద్రంలో పంచతత్వ పార్క్‌కు ఎదురుగా ఏర్పాటు చేయడానికి స్థలాన్ని కేటా యించినట్లు తెలిపారు. ఈ విగ్రహ ప్రతిష్టాపన నిర్మాణం తన స్వంత ఖర్చులతో పూర్తి చేసి వీలైతే అక్టోబర్ 2వ తేదీ రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ పర్యటన సందర్భంగా ప్రారంభ త్స వం చేయించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డికి బిసి సంఘాల, బిసి ఉద్యోగ సంఘాల



నాయకులు ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో నల్లగొండ మార్కెట్ కమిటి చైర్మన్ చీర పంకజ్ యాదవ్, నల్లగొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, హాలియా మార్కెట్ కమిటి చైర్మన్ జవ్వాజి వెంకటేశం, విగ్రహ ప్రతిష్టాపన కమిటి బాధ్యులు నాగుల వేణు, ఓలి సమీర్ కుమార్, తరాల పరమేష్‌యాదవ్, వంగూరు నారాయణ యాదవ్, కొన్నె శంకర్‌గౌడ్, లొడంగి గోవర్ధన్ యాదవ్, దుడుకు లక్ష్మి నారాయణ, రాపోలు పరమేష్, నకిరెకంటి కాశయ్య గౌడ్, చొల్లేటి ప్రభాకర్, ఏడి, సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, ఈరటి బాలరాజుయాదవ్, కంది సూర్య నారాయణ, శ్రీనివాస్, బోనగిరి దేవేందర్, మేకల యాదన్నయాదవ్, పల్లెబోయిన కాశీరాములు, కొలగాని పర్వతాలు, ఎల్‌వి.యాదవ్, కాసోజు విశ్వనాధ ం, అల్లి వేణుయాదవ్, మిర్యాల యాదగిరి, కేశబోయిన శంకర్ ముదిరాజ్, గుండెబోయిన జానయ్య, ముప్పిడి మల్లికారు ్జన్, శంకర్‌గౌడ్, బెల్లి ఆంజనేయులు, ఆనందం దుర్గాప్రసాద్, డా.తండు కృష్ణ కౌండిన్య, నక్క నర్సింహ, ఆనంద్, తిరందాసు రాందాస్, మునాసు ప్రసన్న, గంగుల చందువంశీ, సుంకరబోయిన శివకుమార్, చొల్లేటి రమేష్, కౌన్సిలర్లు బోయినపల్లి శ్రీనివాస్, ఆలకుంట్ల శోభన్‌బాబు, గోగుల శ్రీనివాస్, యామ దయాకర్, రావిరాల శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్, నాయకులు మండలి రవికుమార్ సట్టు గోపి, నిమ్మనగోటి వెంకటరమణ, బి.భాస్కర్, వి.లక్ష్మిపతి, జి.రవిశంకర్‌గౌడ్, జి.రవి, ఎస్.శివకుమార్, ఎస్.వెంకట్, వివిధ బిసి సంఘాల, బిసి ఉద్యోగుల నాయకులు పాల్గొన్నారు.

# కరెంటు కోసం సిపిఐ ధర్నా

*గరిడేపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*

వ్యవసాయానికి 24 గంటల కరెంటు సరఫరా సక్రమంగా అందించాలంటు మండల సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వ హించారు. ఈసందర్భంగా మండల సిపిఐ కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు మాట్లాడుతు ప్రతి మీటింగ్‌లో 24గంటల కరెంటుపై మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు గ్రామాల్లోకి వచ్చి చూస్తే పరిస్థితి అర్థమవుతుందన్నారు. రోజులో కనీసం 5నుంచి 6గంటల కూడా కరెంటు సరఫరా ఉండటం లేదని, ఉన్న సమయంలో కూడ లోఓల్టేజితో ట్రిప్ అవుతుండటంతో అనేక సార్లు కరెంటు వస్తు పోతుండటంతో మోటర్లు కాలిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సబ్‌స్టేషన్‌లలో ఒక ఫీడర్‌లో ఉంటే మరో ఫీడర్‌లో కరెంటు ఉండటంలేదన్నారు. పంటల సాగుకు సాగర్ నీరురాక, కరెంటు సరఫరా లేక వేసిన పంటలు చేతి కొస్తాయో లేదోనని రైతులు ఆందోళన చెందుతన్నారని తెలిపారు. గ్రామాల్లో వ్యవసాయానికి వినియోగించే కరెంటు పరిస్థితి దారుణంగా ఉంటే కనీసం ప్రభుత్వం,ప్రజాప్రతినిధులు తమకేమి పట్టనట్లుగా ఉంటున్నారని ఆరోపించారు. రైతులను ఈవిధంగా ఇబ్బందులకు గురిచేస్తే వచ్చే ఎన్నికల్లో రైతులు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈపరిస్థితి ఇలాగే కొనసాగితే గతంలో ప్రభుత్వానికి పట్టిన గతే పడు తుందన్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి అవసరమైన చర్యలు తీసుకుని రైతులకు నాణ్యమైన కరెంటు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం రెవిన్యూ అధికారులకు మెమోరాండం సమర్పించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు త్రిపురం సుధాకర్‌రెడ్డి, మండల కార్యవర్గసభ్యులు కడియాల అప్పయ్య, ఎడ్ల అంజన్‌రెడ్డి, రైతుసంఘం నాయకులు అంబటి సత్యనారాయణరెడ్డి, పోకల ఆంజనేయులు, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, బొమ్మనబోయిన సోమయ్య, షేక్ నభీసాహెబ్, ఈద పవన్, గోపి తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వం కులాన్ని యూనిట్‌గా తీసుకోవాలి : బొల్ల శివశంకర్

*సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం చేనేతలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా అందించడం లేదని అందుకు సిఎం కేసిఆర్, మంత్రి కేటి ఆర్‌లకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు బోళ్ల శివశంకర్, అవ్వారి భాస్కర్ లు అన్నారు. నారాయణపురం చేనేత సహకార సంఘం సర్వసభ్య సమా వేశంకు వారు ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం పద్మశాలి కులాన్ని యూనిట్‌గా తీసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అందిచనున్న స్టాండ్ల మగ్గాల పథకంకు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన చేనేత పథకాలను బోర్డులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ సంద ర్భంగా అఖిల భారత పద్మశాలి యువజన విభాగం జాతీయ ఇంచార్జీ అవ్వారి భాస్కర్ మాట్లాడుతూ స్వర్గీయ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఎమ్మెల్యేగా గెలుపొందిన ఈ ప్రాంతంలో అధికంగా ఉన్న పద్మశాలి కుటుంబి కులకు ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. రానున్న ఎన్నికల్లో మునుగోడును పద్మశాలీలకు కేటాయించాలన్నారు. నారాయణపురం చేనేత సహకార సంఘం అద్యక్షులు బోళ్ల విఠల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉపా ధ్యక్షులు సంగి లక్ష్మీనారాయణ, మార్కండేయ ఆలయ అధ్యక్షులు సూరపల్లి కుచేలు, సూరపల్లి జనార్ధన్, వంగరి రఘు, ఏలె నరసింహా, సూరపల్లి శివాజీ తదితరులున్నారు.



## మృతుని కుటుంబానికి ఎంపి కోమటిరెడ్డి రూ. 20వేలు సహాయం

*తిప్పర్తి, సెప్టెంబర్ 25,ప్రభాతవార్త:*



తిప్పర్తి మండలం పజ్జూరు గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన విశ్వనాధుల రాజారాములు కుటుంబానికి భువనగిరి పార్లమెంట్ సభ్యుడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రూ.20వేల సహాయం చేశారు. రాజా రాములు మృతి విషయం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ద్వారా తెలుసుకున్న ఎంపి ద్వారా కుటుంబానికి సహాయం అందించారు. తిప్పర్తి మండల పార్టీ అధ్యక్షులు జూకూరు రమేష్, తిప్పర్తి ఎంపిటిసి ఎల్లయ్య, వెంకటాద్రిపాలెం సర్పంచ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఎంపి కోమటిరెడ్డి పంపిన రూ.20వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇండ్లూరు గ్రామశాఖ అధ్యక్షుడు ఏపూరి ఆనంద్, నాయకులు జంజరాల సైదులు, మాతంగి శోభన్‌బాబు, జంజరాల వెంకన్న, జాలసైదులు, సింగం సైదులు, చినుముల నాగరాజ్, చిత్రం లింగస్వామి, జంజరాల విజయ్, జంజరాల రాంబాబు, పగిళ్ళ రాము, మాతంగి నవీన్ తదితరులు పాల్గొన్నారు.




## మహాగణపతులని దర్శించుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

*పెద్దవూర, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:*



నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలంలోని చలకుర్తి, పులిచర్ల యువకులు, గ్రామస్తులు ఆహ్వానం మేరకు గణపతి నవరాత్రి ఉత్స వాలలో భాగంగా 5 గణపతి మండపాల వద్దకు సందరి ్శంచి మహా వినాయకులని దర్శించుకున్న వినాయక విగ్రహాల దాత బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి, యువకులు , నాయకులు, గ్రామస్తులు కలిసి గణనాథులకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజకు విచ్చేసిన బుసిరెడ్డి పాండు రంగారెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. బుసిరెడ్డి పాండు రంగారెడ్డి మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపు కోవాలని అన్నారు. వినాయకుడు అంటే గజాననుడు బుద్ధిని, తెలివిని ఇచ్చేవాడిగా పూజిస్తారు. అన్ని విఘ్నాలు తొలగించే వినయాకుడుకి ఇష్టమైన పుష్పాలు, పండ్లు, పత్రాలతో పూజించి వినాయకుని ఆశీస్సు లు పొందాలని కోరారు. అదేవిధంగా వినాయకుడిని పూజించడం వలన సకల దోషాలు తొలగిపోయి సుఖసంతోషాలు, అష్టఐశ్వర్యాలు చేకూరుతాయని విశ్వాసం. కఠోర దీక్షతో వినాయకుడిని పూజించడం వల్ల నాయకత్వ లక్షణాలు, ఐకమత్యం అలవరు ్చకుని ముందు తరాలకి బాసటగా నిలుస్తారని తెలిపారు. ఈ కార్య క్రమంలో నెల్లికల్ సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి బుడిగపాక లక్ష్మణ్, పవన్, రవి, హరిక్రిష్ణ, మస్తాన్, సత్యం, కొండల్, వినయ్, పగిళ్ల శంకర్, నరసింహ, సైదులు, పరమేష్, నాగరాజు, శివ, అంజి, అక్బర్, ప్రశాంత్, ఇస్మాయిల్, రాంబాబు, షరీఫ్, ముత్యాలు, కొత్తపల్లి సుదర్శన్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, సతీష్, సైదులు, గాలి నరేందర్‌రెడ్డి, అబ్దుల్ కరీం, లక్ష్మయ్య, లక్ష్మారెడ్డి, కాకునూరి శ్రీనివాసరెడ్డి, వెంకన్న యాదవ్, మదు, ఇస్రం లింగస్వామి, పాతనబోయిన కోటయ్య, షేక్ రఫీ, రవి, మహిళలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

*పెద్దవూర, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:*



పెద్దవూర మండలం నివేదిత గెస్ట్‌హౌస్‌లో ఏకాత్మ మానవతావాద సిద్ధాంత కర్త, అఖండభారత స్వాప్నికుడు, తత్వవేత్త, ఆర్థికవేత్త, సామాజిక వేత్త, చరిత్రకారుడు అకలకం దేశభక్తుడు పండిత దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్ధేశించి నాగార్జునసాగర్ బిజెపి నాయకురాలు కంకణాల నివేదితరెడ్డి మాట్లాడుతూ సమాజంలో అస మానతలు రూపుమాపడానికి అంత్యోదయ అనే ఆయుధాన్ని ప్రవంచిన నవభారత రూపశిల్పి, సాధారణ జీవితం గొప్పగా ఆలోచించడం అనే దానికి ప్రత్యక్షంగా జీవించిన మానవతా మూర్తి పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జనసంఘ్ వ్యవసా ్థపకులలో ఒకరిగా భారతీయ జనతా పార్టీ మూల సిద్ధాంతాన్ని ఏకత్మతా మానవతవాదం ప్రవచించిన వ్యక్తిగా ప్రపంచానికి తెలిసిన వ్యక్తి ఆ మహనీయుని జయంతి సందర్భంగా స్మరించు కుందా మన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షులు నరసింహ, శంకర్, ప్రవీణ్, తంగరాజు, సరేష్, సైదులు, నాగరాజు, వెంకటేశ్వర్లు, అంజయ్య, రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయం : నకిరేకల్ ఎమ్మెల్యేచిరుమర్తి లింగయ్య

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో పని చేస్తుందని, ఈ అభివృద్ధిని చూసే ప్రజలు బిఆర్ఎస్ పార్టీలోకి స్వచ్ఛందంగా చేరుతున్నారని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.సోమవారం మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం 50 కుటుంబాల సభ్యులు ఆయన సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు.వారికి ఆయన గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాల్సి అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు.పార్టీలో చేరిన వారిలో మాదగోని అశోక్, ఏనుగుల శంకర్, వనం లింగస్వామి, వెంకటేశ్, కొరివి శ్రీను, శంకర్, నరేష్, భిక్షం, ఎల్లయ్య, నల్ల చంద్ర శేఖర్, యాదయ్య, గుజ్జు రాజు, కళమ్మ, కొరివి ధనమ్మ తదితరులు



పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కొండూరు శంకర్, సర్పంచ్ మేడి పుష్పలత శంకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు బోయపల్లి నర్సింహ్మా, దండు శంకర్ , రేగట్టె నారాయణ రెడ్డి, బత్తుల అంజిరెడ్డి, కల్లూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :



నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంప్ కార్యాలయం వద్ద ప్రతిష్ఠాపన చేసిన వినాయక విగ్రహం వద్ద నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన ఫౌండేషన్ చైర్మన్ వేముల వీరేశం కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం ప్రారంభించారు.

## మహిళా సమస్యలపై ఉద్యమించాలి

చిట్యాల, సెప్టెంబర్ 25,ప్రభాతవార్త:



మహిళా సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని రాష్ట్ర ఉపాధ్యక్షు రాలు పాలడుగు ప్రభావతి మహిళలకు విజ్ఞప్తి చేశారు.చిట్యాల మండల కేంద్రంలో ఐద్వా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జీపు యాత్రలో పాల్గొని ఆమె మాట్లాడారు. నిత్యావసర వస్తువుల ధరలు పెర గడం వలన సామాన్య కుటుంబాల వారు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అధిక ధరలు తగ్గించి రేషన్ షాపుల ద్వారా పద్నా లుగు రకాల నిత్యావసర వస్తువులు పేదలకు ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా సరోజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు పోలెబయిన వరలక్ష్మి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు తుమ్మల పద్మ, బి.ఇందిరా, నాగమణి, లక్ష్మమ్మ, యాదమ్మ, అండాలు, తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల అడుగుజాడల్లో ముందుకు సాగాలి

**...శివర్ల రమేష్**

చింతపల్లి ,25సెప్టెంబర్,ప్రభాతవార్త:



పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ లాంటి మహనీయుల అడుగుజాడల్లో ప్రజలంతాసాగాలని వారి ఆశయాల సాధనకోసం మనమంతా కృషి చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలో ఆయన ఆధ్వర్యంలో సోమవారం పండిట్ దీన్ దయాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు హాజరై పండిట్ దీన్ దయాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ అంత్యోదయ పథకంద్వారా చిట్టచివరి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమపథకాలు అందించాలని సూచించిన మార్గదర్శకుడు, రాజకీయాల్లో మానవతా దృక్పథం ఉండాలని సూచించిన మహనీయుడు,భారతీయ జన్ సంఘ్ వ్యవస్థాపకులు అన్నారు. ఆయన అడుగుజాడల్లో ముందుకు సాగి, వారి ఆశయాలను సాధించాలని కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్‌గౌడ్, మోరా వెంకటరమణ, రాపర్తి సతీష్, కుందేళ్ల శ్రీశైలం, కొప్పుల మహేష్‌గౌడ్, రజాపురోహిత్ భవాని , తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న - ఎంపిటిసి

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



మండలంలోని చెర్వుగట్టు గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ముత్యాలమ్మగుడి దగ్గర ఏర్పాటు చేసిన వినాయక ఉత్సవాలలో భాగంగా సోమవారం స్థానిక ఎంపిటిసి మేకల రాజిరెడ్డి అన్నదాన కారంసయక్రమాన్ని ఏర్పాటు చేసిన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని అన్నారు.కార్యక్రమంలో దొడినడ నర్సింహ్మా, గుంటి నర్సింహ్మా, మర్రి నర్సింహ్మా, శ్రీను స్వామి, వార్డు సభ్యులు గాదరి రాంబాబు, మచ్చ లింగయ్య, చంద్రయ్య, దొడ్డి యాదయ్య, మేకల కరుణాకర్ రెడ్డి, గౌరిదేవి శంకర్, రాజు, దెండె శంకర్, మల్ల శంకర్, గుండి నరేశ్, పొడిచేటి రాము, వనం శంకర్, చెదురువెల్లి రమేశ్, కట్ట భిక్షం, కూకుట్ల శ్రీకాంత్, సాయి, కొండ్ర పెంటయ్య, మోటె మహేశ్, భరత్, మద్దెల రమేశ్, కృష్ణయ్య, యాదయ్య తదితర గ్రామ ప్రజలు,పాల్గొన్నారు.

## పిహెచ్‌డి పట్టా పొందిన సరిత

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



మహాత్మాగాంధి యునివర్సిటి అసిస్టెంట్ ప్రొఫెసర్ డా॥కె.మాధురి గైడెన్స్‌లో రిసెర్చ్ చేసి పిహెచ్‌డి పూర్తి చేశారు పెండ్యాల సరిత.ఐసొలేషన్, కారెక్టొరిజేషన్ మరియు ప్రొడక్షన్ ఆఫ్ మెక్రోబియల్ బయో సర్ఫ్యాక్టాంట్స్ పర్ ప్లాంట్ గ్రోత్ అండ్ బమో కంట్రోల్ అంశంపై పరిశోధన చేసి పంట మొక్కల పెరుగుదలకు మరియు వ్యాధులు కలిగించే సూక్ష్మ జీవులను అరికట్టడానికి రసాయనక ఎరువులు, పురుగుల మందులు వాడడం వలన పర్యావరణానికి హాని కలిగిస్తుందని వారి పరిశోధనలో మొక్కల పెరుగుదలకు మరియు వ్యాధులను కలిగించే హానికారక సూక్ష్మ జీవులను అరికట్టడానికి బమో సర్ఫ్యాక్టాంట్లను ఉత్పత్తి చేసే సూక్ష్మ జీవిని కనుక్కున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆమెను గైడ్ టీచర్ మరియు విశ్వవిద్యాలయ సిబ్బంది అభినందించారు.


## గణేష్ మండపాల వద్ద ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయిననాటినుండి అన్ని మండపాలను సందర్శిస్తూ నిర్వాహకులను ఉత్తేజపరుస్తున్నారు నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య.సోమవారం పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే కాలనీలో వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కమిటి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

## వీడ్కోలు సన్మానం

కేతేపల్లి, సెప్టెంబర్ 25,ప్రభాతవార్త:



కేతేపల్లి మండలం భీమవరం గ్రామం జెడ్పి హైస్కూల్ ప్రధానో పాధ్యాయురాలు బి. శైలజ బదిలీపై వెళుతున్న సందర్భంగా ఆమెను భీమారం గ్రామ సర్పంచ్ బడుగుల శ్రీనివాస్ యాదవ్ కలిసి సన్మానించి, హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో హైస్కూల్‌కి నూత నంగా విచ్చేసిన హెచ్ఎం కె.బిక్షమయ్య, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం వై నరేందర్‌రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, మరియు హైస్కూల్ చైర్మన్ పజ్జూరి విష్ణు, పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మాతంగి రాములు, గుణగంటి నాగరాజు, పరాంకుషమ్, శ్రవణ్ కుమార్, సోమగాని శ్రీనివాసు, సయ్యద్ ఫరీద్, మాతంగి ప్రభాకర్, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పండిట్ దీన్ దయాళ్ జయంతి

కేతేపల్లి, సెప్టెంబర్ 25,ప్రభాతవార్త:



కేతేపల్లి మండల కేంద్రంలో రాచకొండ గోపి ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాళ్ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు ఐతగోని అనిత, జిల్లా నాయకులు తాదోజు నర్సింహా చారి, చెరుకు రోశయ్య, మండల ప్రధాన కార్యదర్శి పిట్టల వెంకట్, మండల ఉపాధ్యక్షులు వీరబోయిన నాగయ్య, కోశాధికారి ఐతగోని చంద్రశేఖర్, మహిళా మోర్చా అధ్యక్షులు సమ్మెట విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ గడపకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

- పిఏపల్లి మండలాన్ని ఆదర్శ మండలంగా మారుస్తా
- నియోజకవర్గంలోని రవాణ వ్యవస్థకు 126 కోట్ల మంజురు
- మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షులు,ఎమ్మెల్యే రవీందర్‌కుమార్



అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**పెద్దఅడిశర్లపల్లి,సెప్టెంబర్25,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలను అభివృద్దే చేయడంతో పాటు ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షులు,దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీందర్‌కుమార్ అన్నారు.సోమవారం నాడు ఆయన మండలంలోని పలు గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు కోలాటాల నృత్యాలతో మహిళలు,బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. మండలంలోని చిల్కమర్రి గ్రామంలో 68 లక్షలతో రోళ్ళకల్ గ్రామంలో 1.55 కోట్లతో అంగడిపేట గ్రామంలో 1.14 కోట్లతో అంగడిపేటతండాలో1.95 కోట్లతో మేడారం గ్రామంలో 9.60 కోట్లతో మల్లాపురం గ్రామంలో 1.30 కోట్లతో బిటి రోడ్డు రెన్యూవల్ పనులకు,పిఏపల్లి మండల కేంద్రంలో 57.50 లక్షల,యల్లాపురం గ్రామంలో 2.80 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్ అభివృద్ధి పనులకు మన ఊరు-మన ప్రభుత్వం-మన పథకాలు కింద చేపట్టనున్న పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని మండలలోని రహణ వ్యవస్థ మెరుగు పరిచేందుకు తెలంగాణ రాష్ట్రం 126 కోట్ల ముంజురు చేసిందని ఆయన అన్నారు, పిఏపల్లి గ్రామాన్ని అన్నిరంగాలల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా మారుస్తానని ఆయన అన్నారు,ఎకెబీఆర్ లిప్టు ద్వారా మండలన్ని సస్యశ్యాలంగా అవుతుందని ఆయన అన్నారు, తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమా పథకాలు,చేస్తున్న అభివృద్ధి దేశంలోని ఏ రాష్ట్రంలో లేని పథకాలను అమలు చేసి దేశంలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ నంబర్‌వన్‌గా తెలంగాణ రాష్ట్రం ఉందని తెలిపారు. గ్రామాలలో సంక్షేమా పథకాలు ఆసరా పెన్షన్, రైతుభీమా, రైతుబంధు, కళ్యాణాలక్ష్మి, షాధీముభారక్, రైతులకు 24 గంటల ఉచిత కరెంటు లాంటి పథకాలతో గ్రామాలలోని ప్రతి ఇంటికి లబ్ధి చేకూరిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు,పిఏసీఎస్ చైర్మన్ యల్గూరి వల్లపురెడ్డి,వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితనర్సింహ్మా,సర్పంచ్ గోర్లసైదమ్మశ్రీనివాస్,సర్పంచ్ ఫోరం మండల అద్యక్షులు మునగాల అంజిరెడ్డి, కోదండపురం ఆలయ కమిటి చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండల్ యాదవ్,ఎంపీటీసీల ఫోరం మండల అద్యక్షులు మేగావత్ బన్సిలాల్,మార్కెట్ కమిటి సభ్యులు ఎర్ర యాదగిరి,బీఆర్ఎస్ పార్టీ మండల ప్రదాన కార్యదర్శి తోటకూరి పరమేష్,ఎంపిటీసీ మద్దిమడుగు కళమ్మకర్ణయ్య,బీసీసెల్ మండల అద్యక్షులు బోడ్డుపల్లి కృష్ణ,మహేందర్,శ్రీను,కొండల్,పాల్వాయి రంగారెడ్డి,జెల్ల వెంకటేశ్వర్లు,పిల్లి రామయ్య,శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.



గ్రామాలల్లో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

# సాగర్‌లో రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**70 సంవత్సరాల కల నెరవేరిందని కాలనీవాసుల ఆనందం**

**బిఆర్ఎస్ ముమ్మాటికి పనులు చేసే ప్రభుత్వం నోముల**

**నాగార్జునసాగర్, సెప్టెంబర్ 25,ప్రభాతవార్త:** అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచిన నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు స్థానిక ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డు విజయ విహార్ అతిధిగృహం సమీపంలోని నిమ్మల రాములు విగ్రహం నుండి విజయ్‌కుమార్ ఇంటి వరకు నూతనరోడ్డు పనులకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా నోముల భగత్ కుమార్ విజయ్ విహార్ కాలనీవాసులను ఉద్దేశించి మాట్లాడుతూ గత 70 సంవత్సరాలలో ఈకాలనీ వైపు ఏనాయకుడు కన్నెత్తి చూడలేదని, ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం ఈ కాలనీకి రోడ్డు పది రోజులలో పూర్తవుతుందని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం ఎంత మాత్రం కాదని ఇది ముమ్మాటికి చేతల ప్రభుత్వమని ఆయన కాలనీవాసులను ఉద్దేశించి అన్నారు. ఈకార్యక్రమంలో పెద్దవూర జెడ్పిటిసి అబ్బిలి కృష్ణారెడ్డి,నందికొండ మున్సిపాలిటీ చైర్మన్ కర్ణ అనూష శరత్‌రెడ్డి,వైస్ చైర్మన్ మందా రఘువీర్ బిన్నీ, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు



కర్ణ బ్రహ్మానందరెడ్డి, 1వ వార్డు కౌన్సిలర్ రమావత్ మంగ్తా నాయక్, నాయకులు కాలుకృష్ణ, శీలం వెంకటయ్య, యూత్ అధ్యక్షులు హర్ష, కండెల వెంకటేశ్వర్లు, విజయవిహార్ కాలనీవాసులు ఈ రోడ్డు నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం కాలనీవాసులు ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్‌తో మాట్లాడుతూ మా తాతల తండ్రులు ఈరోడ్డు రాదని నిత్యం బాదపడే వారని బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా మా కాలనీకి వేసునతన్న నూతనరోడ్డుతో ఇక మా బాధలు తొలగిపోయాయని కాలనీ వాసులంతా ముక్తకంఠంతో ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

## చండూరులో ముమ్మరంగా సమీకృత మార్కెట్ నిర్మాణం

**2కోట్లతో నిర్మాణ పనులు ప్రారంభం**

**అందుబాటులోకి 75కిపైగా దుకాణాలు**



**చండూరు,25సెప్టెంబర్,ప్రభాతవార్త :** చండూరులోని మార్కెట్ యార్డులో సమీకృత మార్కెట్ నిర్మాణం ముమ్మరంగా సాగుతోంది. 2కోట్లతో నిర్మాణ పనులు ప్రారంభించారు. అవసరానికి మేరా మరికొన్ని కోట్లు మంజూరు కానున్నాయి. ఈ మార్కెట్‌కు ప్రధాన ద్వారాన్ని నల్లగొండకు వెళ్లేమార్గం వైపు ఏర్పాటు చేస్తున్నారు. రెండంతస్తుల మేర దుకాణాలను దుకాణ షెడ్లను నిర్మిస్తున్నారు. మొత్తం 75నుండి 90వరకు దుకాణాలు నిర్మిస్తుంచడంతోపాటు ,లైటింగ్ సిస్టంతో పాటు మరుగుదొడ్లు, మూత్రశాలలు ఏర్పాటు చేస్తున్నారు. సమీకృత మార్కెట్ లో కూరగాయలు, మాసం అమ్మకాలకు ,అలాగే పూలు ,పండ్ల విక్రయానికి వేరువేరుగా దుకాణాలను కేటాయిస్తారు. సమీకృత మార్కెట్‌కు వెళితే అన్ని ఒకే చోట కొనుగోలు చేసుకునే అవకావం ఉంటుంది,ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. గుత్తేదారు యత్తపు మధుసూదన్‌రావు నిత్యం దగ్గర ఉండి పనులు వేగంగా చేయిస్తున్నారు.

# సూర్యాపేట జిల్లాపోలీస్ గ్రీవెన్స్ డే

**నేటి కార్యక్రమానికి 10 పిర్యాదులు**

**పిర్యాదుదారులతో మాట్లాడి పిర్యాదులు పరిశీలించిన ఎస్పీ**

**సూర్యాపేట,సెప్టెంబర్25ప్రభాతవార్త ;** ఇతరులను ఇబ్బందులకు గురిచేసే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల పోషణ వరసులపైనే ఉంటుంది, వృద్ధులను ఇబ్బంది పెడితే సీనియర్ సిటిజన్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటాము అని ఎస్పీ అన్నారు.శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ ఐపిఎస్ అన్నారు.

# హోమ్ గార్డ్ కుటుంబానికి ఎస్పీ రాజేంద్ర ఆర్థిక సహాయం

**సూర్యాపేట,సెప్టెంబర్25ప్రభాతవార్త :** నగదును అందజేసిన అధనపు ఎస్పీ నాగేశ్వరరావు .జిల్లా హోంగార్డ్ శాఖ నందు విధులు నిర్వహిస్తున్న సక్రు నాయక్ ఈరోజు అనారోగ్యంతో మృతి చెందారు. సక్రు నాయక్ మృతికి గాను జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఐపీఎస్ సంతాపం తెలిపి జిల్లా పోలీసు సంక్షేమం ద్వారా తక్షణ సహాయంగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ నాగేశ్వరరావు సూర్యపేట డివిజన్ డిఎస్పి నాగభూషణం, జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షులు రామచంద్ర గౌడ్,ఆర్ఎస్ఐ అశోక్ లతో కలిసి సక్రు నాయక్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన ప్రెస్ మీ నాగేశ్వరరావు మాట్లాడుతూ సిబ్బందికి జిల్లా పోలీస్ శాఖ ఎప్పుడు అందుబాటులో ఉంటుందని, సిబ్బంది సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

## డాక్టర్ పుల్లారావుకు సామాజిక రక్షకుడు అవార్డు




**నల్లగొండటౌన్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :** లయన్స్‌క్లబ్ ద్వారా పేద ప్రజలకు సామాజిక సేవ చేస్తున్న నల్లగొండ జిల్లా కేంద్రానికి చెందిన ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లారావుకు సామాజిక రక్షకుడు అవార్డు దక్కింది. సోమవారం బంజారాహిల్స్ ఐఎంఏ ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని రికార్డింగ్ ఫిల్మ్ క్లబ్‌లో సినీ హీరో సుమన్, చిత్ర పరిశ్రమ గాయకుడు మను, బిఆర్ఎస్ నాయకులు నాగేందర్ చేతుల మీదుగా అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత పుల్లారావు మాట్లాడుతూ సమాజంలో ఉత్తమ సేవలు అందించినందుకు నాకు అవార్డు రావడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ అవారు ్డ అందుకున్నందుకు ప్రజలకు మరింత సేవలు అందించేందుకు భాగ్యం దక్కిందన్నారు. అవార్డు రావడం పట ్ల ఐఎంఏ నీలగిరి ఆధ్వర్యంలో డాక్టర్ పుల్లారావుకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉస్మానియా సూపరింటెండెంట్ డాక్టర్ మధు శేఖర్, స్త్రీల వ్యాధినిపుణులు డాక్టర్ మంజుల, పద్మశ్రీ అవార్డ్ గ్రహీత డాక్టర్ గుట్ట సురేష్, ఐఎంఏ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సంపత్‌రావు, ఐఎంఏ బంజారా హిల్ అధ్యక్షులు ప్రభుకుమార్, హైద్రాబాద్ డిఎంహెచ్‌వో డాక్టర్ వెంకట్,సభ్యులు డాక్టర్ హరిచరణ్, డాక్టర్ నవీన్, డాక్టర్ అశోక్, డాక్టర్ లింగమూర్తి, డాక్టర్ విజయ్‌రావు, డాక్టర్ వసంతరావు, డాక్టర్ జానకి, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ రేవతి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 27న మత్స్యగిరి లక్ష్మీనరసింహాస్వామి దేవస్థాన హుండీ లెక్కింపు

**వలిగొండ, ప్రభాతవార్త :**

మండలంలోని వెంకటాపురం గ్రామంలో మత్స్యగిరి లక్ష్మీనరసింహాస్వామి దేవస్థాన హుండీలను ఈ నెల 27న దేవాదాయ ధర్మాదాయ శాఖ, రెవెన్యూ శాఖ, పోలీసు శాఖ అధికారుల, స్థానిక సర్పంచ్, ఎంపీటీసీల సమక్షంలో ఆలయ సిబ్బంది లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి మోహన్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

# అభివృద్ధి పనుల కోసం రూ.87 కోట్లు విడుదల

**నల్లగొండటౌన్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

నల్లగొండ పట్టణంలో వివిధ అభివృద్ధి పనుల కొరకు జివో.ఆర్‌టి నెం.747 తేది.25.9.2023 ద్వారా కెసిఆర్ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం రూ.87 కోట్లు మంజూరు చేసినట్లు నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి సోమవారం తెలిపారు. పట్టణంలోని 48 వార్డులలో వివిధ అభివృద్ధి పనులు, సిసి రోడ్లు, డ్రైనేజీలు, పార్కుల అభివృద్ధి, వాటర్ వర్క్స్ తదితర పనుల కొరకు రూ.55 కోట్లు, డిఈవో ఆఫీస్ నుండి కేశరాజుపల్లి వరకు మీడియన్ లైటింగ్, చెట్ల పెంపకం కొరకు అదనంగా రూ.18 కోట్లు, వివేకానంద స్టాట్యూ నుండి పెద్ద బండ వరకు మీడియన్, సెంట్రల్ లైటింగ్, ఫుట్‌పాత్‌ల నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణం కొరకు అదనంగా రూ.14 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. దత్తత తీసుకున్న నల్లగొండ అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి కెసిఆర్‌కి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్‌కి, జిల్లా అభివృద్ధి ప్రదాత గుంటకండ్ల జగదీష్‌రెడ్డికి తాను జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. నల్లగొండ అభివృద్ధికి అడిగినన్ని నిధులు కేటాయించి నల్లగొండను సుందర నందనంగా అభివృద్ధి పరుస్తూ..తనకు టికెట్ ఇచ్చి ఎమ్మెల్యేను చేసి అభివృద్ధిలో భాగస్వామిని చేసినందుకు కెసిఆర్‌కి సర్వదా కృతజ్ఞుడనని చెప్పారు.



## ఆలేరులో బీఆర్ఎస్ విజయానికి పక్కా వ్యూహం



**-విపక్షాల ఎత్తులకు పై ఎత్తులు వేస్తున్న గొంగిడి**
**-నియోజకవర్గంలో ప్రతి గ్రామం నుండి బీఆర్ఎస్‌లో భారీ చేరికలు**
**-హ్యాట్రిక్ విజయం దిశగా వ్యూహాత్మక అడుగులు**

**గుండాల, ప్రభాతవార్త :** విపక్షాలు వేసే ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి సారధ్యంలో పక్కా ప్రణాఇకలు వేస్తున్నాడంతో టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలో నయా జోష్ నింపినట్లు అవుతుంది. ఎప్పటికప్పుడు ప్రజల్లో ఉండేలా పక్కా ప్రణాళికలు రూపొందించుకుంటూ ప్రభుత్వ పనులు చూస్తూనే పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా గొంగిడి దంపతులు పాల్గొంటున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రజాదర్బార్ ఏర్పాటు చేసి కొత్త వరవడికి శ్రీకారం చుట్టారు. ఆలేరు నియోజకవర్గం పరిధిలోని కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నారు. ఇటీవల పంచాయతీ రాజ్ శాఖ మాత్యులు ఎర్రవెల్లి దయాకర్‌రావును ఇటీవల మండల కేంద్రానికి పిలిపించి సుమారుగా రూ.40కోట్ల అభివృద్ధి నిధులను మంజూరు చేయించి హౌరా అనిపించుకున్నారు. ఇది ఇలా ఉండగా సాగు,త్రాగునీటి వనరులను తప్పించేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించి ఒకవైపు దేవాదుల మరోవైపు బున్యాదిగాని కాలువ మరమ్మత్తు పనులను శరవేగంగా పూర్తి చేయించే పనుల్లో నిమగ్నమయ్యారు. దీనికి తోడు ఇటీవల యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు, జిల్లా మంత్రి జగదీశ్వర్‌రెడ్డిల సహకారంతో అడుగులు ముందుకు వేయడంతో నియోజకవర్గంలో హర్షాధికేతనలు వ్యక్త ంచేస్తున్నారు. ఒకవైపు అభివృద్ధి పనులు, మరోవైపు సీఎం నిర్దేశించిన లక్ష్యాల మేరకు పార్టీని మరింత బలోపేతం చేసేందుకు క్షేత్రస్థాయిలో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి ముందుకు సాగుతున్నారు. కాగా ముచ్చటగా మూడోసారి గెలుపుకు గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు. వ్యూహం రచించడంలో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య. ప్రతిపక్షాల ఎత్తులను చిత్తు చేసేందుకు తనదైన శైలిలో ముందుకు వెళ్తున్నారు. మహేందర్‌రెడ్డి రచించిన వ్యూహాలు, ప్రతిపక్ష నాయకులకు అంతుచిక్కని విధంగా ఉంటాయని, ఆయన వ్యూహాత్మక నిర్ణయాలు ఇతర పార్టీల నాయకులు సైతం శభాష్ అనేలా ఉంటున్నాయి. గొంగిడి మహేందర్‌రెడ్డి నియోజకవర్గంలో అన్ని గ్రామాల నాయకులకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండడంతో పాటుగా వారిని పేర్లు పెట్టి పిలిచి వారి బాగోగులను అడగడంతో దిట్ట. యాదగిరిగుట్ట దేవస్థానం అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్నారు. నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు, కాళేశ్వరం సాగునీరు రప్పించడంలో ఎమ్మెల్యే కృషి ఎంతో చేశారు. గుండాల లాంటి మారుమూల ప్రాంతానికి సాగునీరు అందించిన ఘనత ఎమ్మెల్యేకే దక్కుతుంది. ఆలేరులో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు, హైవేపై అండర్ పాస్ ఏర్పాటు, ఒంటరి మహిళలకు పెన్షన్ కోసం ప్రభుత్వాన్ని ఒప్పించడం, అవసరం అయిన చోట వాగులపై చెక్ డ్యాంల నిర్మాణం, నియోజకవర్గ వ్యాప్తంగా బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, కమ్యూనిటీ భవనాలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణం వంటి అనేక పనులు చేయడం గొంగిడి సునీతకు మంచి పేరును తీసుకొచ్చాయి. అనారోగ్యంతో ఉన్న ప్రతి ఒక్కరికి నిమ్స్‌లో చేర్పించి ఎంతో మందికి అనేక విధమైన ఆపరేషన్‌లు చేయించారు. అధిష్టానం నుండి సీఎం కేసిఆర్, మంత్రి కేటీఆర్‌లు అండదండలు పుష్కలంగా ఉండడంతో ఆలేరును అన్ని విధాలుగా గొంగిడి మహేందర్‌రెడ్డి మరింత అభివృద్ధి చేస్తారని ప్రజలు విశ్వసిస్తున్నారు. ఎన్నో రకాల ప్రజారంజక పాలన అందిస్తున్న గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గెలుపు సునాయాసమేనని ఇప్పటికే నియోజకవర్గంలో చర్చ జరుగుతోంది.

## పోచంపల్లి చేనేత వస్త్రాలకు దక్కిన అరుదైన గౌరవం

### మిస్సెస్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఫైనల్ పోటీలలో చేనేత వస్త్రాలలో ఆకట్టుకున్న ఫైనలిస్టులు



**భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :** హైద్రాబాద్‌లోని నోవాటెల్ హోటల్‌లో మాజీ మిస్సెస్ ఇండియా అండ్ ఆసియన్ ఫసిఫిక్ మమతా త్రివేది ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి జరిగిన మిసెస్స్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఫైనల్ పోటీలో భాగంగా ఫైనల్‌కు ఎన్నుకోబడ్డ 34 మంది అభ్యర్థులు పోచంపల్లి చేనేత వస్త్రాల ప్రచారంలో భాగంగా ఫైనలిస్టులందరూ చేనేత వస్త్రాలను ధరించి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పోచంపల్లి టై అండ్ డై అసోసియేషన్ ఇక్కత్ వస్త్రాలలో ఫైనల్ ఇక్కత్ వస్త్రాలను ధరించి ప్రేక్షకులను అలరించారు. ఈ సందర్భంగా మమతా త్రివేది మాట్లాడుతూ .. పోచంపల్లి చేనేత వస్త్ర కళ ఎంతో అద్భుతంగా ఉంటుందని, ఇక్కడ ప్రాంతాన్ని సందర్శించిన తరువాత కార్మికులు చేనేత వస్త్రాల కోసం కష్టపడుతున్న వారికి రావాల్సిన గుర్తింపు రావడం లేదని, ఇది గమనించిన తరువాత కార్మికులకు మా వంతు సహాయం కోసం వస్త్రాల ప్రచారంతో పాటు ఆదరణ లభించే విధంగా వస్త్రాలకు ప్రచారమే లక్ష్యంగా ఇక్కడ అభ్యర్థులు ధరించి ప్రదర్శన నిర్వహించడం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా మరింత గుర్తింపు తెచ్చే విధంగా తమ వంతు కృషి చేస్తున్నామని ఆమె తెలిపారు. అనంతరం టై అండ్ డై అధ్యక్షుడు తడక రమేష్ చేనేత వస్త్రంపై రూపొందించిన జీ20 లోగోను ఆమెకు అందించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భారత లవకుమార్, ఉపాధ్యక్షుడు బోగ విష్ణు, కోశాధికారి ముసుకూరి నరసింహ, సభ్యులు సీత లక్ష్మణ్, గంజి బాలరాజ్, సీత భవాని, గుండు ఉప్పలయ్య, తాటి గిరిబాబు, ఉన్నారు.

## ప్రజల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

### కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

**భువనగిరి, ప్రభాతవార్త :** ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ టీ.వినయ్‌కృష్ణారెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి పిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన 21 ఫిర్యాదులను స్వీకరించారు. ఇందులో రెవెన్యూ శాఖ 14, ఎంప్లాయిమెంట్ శాఖ 3, పంచాయతీరాజ్, విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, చేనేత శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జీ.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి పద్మజారాణి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# సందిగ్ధంలో

## ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు ....?

### చండూరులో ఉన్నట్టా లేనట్టా...

### ఆసుపత్రికోసం పరిశీలించిన ఆదనపు కలెక్టర్



**చండూరు,25సెప్టెంబర్,ప్రభాతవార్త :** స్త్రీ శక్తి భవనంలో ఏర్పాటు చేయబోయేది రెవెన్యూ డివిజన్ కార్యాలయమా లేక ప్రభుత్వ ఆసుపత్రా అనే సందిగ్ధం ప్రజల్లో నెలకొన్నది.సోమవారం అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఆర్డీవో రవి ఆర్డీవో కార్యాలయ భవనం కోసం కేటాయించిన స్త్రీ శక్తి భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆసుపత్రికి భవనం సరపోతుందా అని మండల వైద్యాధికారి మాస రాజును ప్రశించగా, సరిపోతుందని సమాధనం ఇచ్చారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు. కస్తాల రోడ్డులో పలు నిరుపయోగంగా ఉన్న భవనాలను పరిశీలించారు.దీంతో స్త్రీ శక్తి భవనంలో ఆసుపత్రి ఏర్పాటు చేస్తున్నారా, లేక రెండు ఏర్పాటు చేస్తున్నారా అనే అపోహ ఏర్పడింది.అధికారుల తీరుతో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చండూరులో ఉన్నట్టా లేనట్టా ,మరో చోటుకు తరలించే ప్రయత్నం ఏమైనా చేస్తున్నారా అనే అనుమానం ప్రజల్లో నెలకొన్నది. ఓ వైపు రెవెన్యూ కార్యాలయం ఏర్పాటుకు పనులు చురుకుగా సాగుతున్న తరుణంలో అధికారుల పరిశీలతో ప్రజల్లో గందరగోళం నెలకొన్నది. ఏది ఏమైనా ప్రజల అనుమానాలు నివృత్తి కావాలంటే కొద్దిరోజులు వేచి చూడాల్సిందే.ఈ పరిశీలన కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, ఎన్నికల ఉప తహసీల్దార్ దీపక్ ,వైద్యాధికారి మాస రాజు, ఏఈ రమేష్, పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో గోల్డ్, సిల్వర్, బ్రాంజి పతాకాలను సాధించిన విద్యార్థులు



**మోత్కూరు ప్రభాతవార్త:** హైదరాబాద్ కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో సుమాన్ చోట కాన్ కరాటే క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి కరాటే పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు మోత్కూరు పట్టణానికి చెందిన సిటీరియో ఇంటర్నేషనల్ కరాటె డు క్లబ్ విద్యార్థులు పాల్గొని అనేక పతాకాలు సాధించారిన సీనియర్ కరాటే మాస్టర్ అన్నెపు వెంకట్ తెలిపారు. ఇందులో ఎల్లో బెల్ట్ కటా విభాగంలో మన్నె సిరివెన్నెల గోల్డ్ మెడల్ సాధించినది, అలాగే బయిరు రేణుశ్రీ సిల్వర్ మెడల్ సాధించింది, అలాగే చందా వీణ బ్రాంజి మెడల్ సాధించినది, అలాగే గ్రీన్ బెల్ట్ కటా విభాగంలో మన్నె సాయికుమార్ గోల్డ్ మెడల్, కే.వినయ్ సిల్వర్ మెడల్, ఎండి.జోమన్ బ్రాంజి మడల్ సాధించారు. అలాగే సబ్ జూనియర్ ఎల్లో కటా విభాగంలో వడకాల అద్విత్ తేజ గోల్డ్ మెడల్, బుర్ర నీరజ్ బ్రాంజి మెడల్ సాదించారు. గ్రీన్ బెల్ట్ కటా విభాగంలో బైరు శ్రీమాన్ గోల్డ్ మెడల్ సాధించాడు. అలాగే సారంగండ్ల చైతన్ సిల్వర్ మెడల్ సాధించారు. అలాగే బ్లాక్ బెల్ట్ కటా విభాగంలో ఊర మత్స్యగిరి బ్రాంజి మెడల్ సాధించాడు. మెడల్స్ సాధించిన విద్యార్థులను, అలాగే కరాటే కోచ్‌ను కరాటే గ్రాండ్ మాస్టర్ పీ.బాలరాజు అభినందించారు.

# నిర్భయంగా ఓటుహక్కును వినియోగించుకోవాలి

*మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*

ఎన్నికల కమిషన్ అదేశాల మేరకు రెవిన్యూ అధికారులు సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని విజేత డిగ్రీ పిజి కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ తెడ్ల ధనుంజయ మాట్లాడుతూ ఓటుహక్కు కలిగిన ప్రతి విద్యార్థిని విద్యార్థులు రాజకీయ నాయకులు చూపే డబ్బు,మద్యం లాంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటుహక్కును వినియోగించుకోవడంతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేలా చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందన్నారు. ఈ అవగాహన సదస్సులో డిఆర్‌డిఎ ఎపిఎం శేషన్న, సిసిఎం సైదులు, శంకర్, అధ్యాపక బృందం జ్యోతి సైదాచారి తదితరులు పాల్గొన్నారు.



# 27న మిర్యాలగూడ బంద్‌ను విజయవంతం చేయాలి

**మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్**

*మిర్యాలగూడ క్రైం,సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*

అన్ని అర్హతలు, అవకాశాలు ఉన్న మిర్యాలగూడను నాగార్జునసాగర్–మిర్యాలగూడ జిల్లా పేరుతో కొత్త జిల్లా ఏర్పాటు చేయాలని కోరుతూ ఈనెల 27న జిల్లా సాధన సమితి అధ్వర్యంలో జరగనున్న మిర్యాలగూడ పట్టణ బంద్‌కు వ్యాపార, వాణిజ్య, విద్యాసంస్థలు, ప్రతి ఒక్కరూ సంపూర్ణ మద్దతు తెలిపి బంద్‌లో పాల్గొనాలని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. జిల్లా సాధన సమితి అధ్వర్యంలో బంద్‌కు అన్ని వర్గాల వారు సహకరించి, బంద్‌లో పాల్గొనాలని కోరుతూ విస్తృత ప్రచారాన్ని చేపట్టారు. పాఠశాలలు, కళాశాలలు, హోటళ్లు, వివిధ వ్యాపార సంస్థలకు బంద్ సమాచారం తెలియజేయడం జరిగిందని జిల్లా సాధన సమితి నాయకులు పేర్కొన్నారు. ఈనెల 27న ఉదయం 9గంటల నుండి మధ్యాహ్న 12గంటల వరకు స్వచ్ఛందంగా మిర్యాలగూడ బంద్‌కు సహకరించాలని భార్గవ్ పేర్కొన్నారు. బాధ్యతగా విద్యార్థి, అనుబంధ సంఘా నాయకులు ప్రతి ఒక్కరూ మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు సాధన ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మిర్యాలగూడ బంద్ విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్ కోరారు. ఈ సమావేశంలో నీల మోహన్‌రావు, ఎంపిటిసి సైదులు, కోల సైదులుముదిరాజ్, డాక్టర్ జాడి రాజు, కళాకారుడు దారం మల్లేష్‌యాదవ్, దశరథనాయక్, దుర్గాప్రసాద్, కోటయ్య, పొగుల సైదులుగౌడ్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

*అవంతీపురం(మిర్యాలగూడరూరల్), సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*

విద్యార్థులు విద్యతో పాటు శారీరక, దృఢత్వం, మానసికోల్లాసంతో పాటు స్నేహసంబంధాలు పెంపొందించేందుకు క్రీడల్లో రాణించాలని మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. సోమవారం మిర్యాలగూడ మండలం అవంతీపురంలోని స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ బధిరుల అశ్రమ పాఠశాలలో రంగోళి, చిత్రలేఖనం పోటీలను అమె ప్రారంభించారు. అనంతరం అమె మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఈ క్రీడలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ చూపి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. వివిధ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ



కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సీతారామారావు, ఎంపిఓ వీరారెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, పంచాయతీ కార్యదర్శులు ఎస్.గాయత్రి, శ్రీకాంత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ అధ్వర్యంలో మంత్రి దిష్టిబొమ్మదగ్ధం

*మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*

గత 15 రోజులుగా మిర్యాలగూడ అర్డీఓ కార్యాలయం ఎదుట తమ సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, అయాలు సోమవారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ ఎదుట మంత్రి సత్యావతిరాథోడ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లు, అయాలు సమస్యలు పరిష్కరించాలని ధర్నాలు, రాస్తారోకోలు చేస్తునప్పటికీ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. మహిళా మంత్రిగా ఉండి అంగన్‌వాడీ డీచర్ల బాధలు పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న సత్యావతిరాథోడ్‌పై అగ్రహం వ్యక్తం



చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి అంగన్‌వాడీ జెఎసిని పిలిచి వారితో చర్చించి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, ఎఐటియుసి నాయకులు రాంమూర్తి, ఎండి సయీద్, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి లింగానాయక్, వల్లంపట్ల వెంకన్న, అంగన్‌వాడీ టీచర్లు బైరెడ్డి రాణి, సులోచన, వజ్రమ్మ, ప్రమీల, పార్వతి, మల్లేశ్వరి, రాణి, భాగ్యమ్మ, సైదాబిబేగం, లక్ష్మమ్మ, సుజాత, సునీత, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దాం

*త్రిపురారం,25సెప్టెంబర్,ప్రభాతవార్త:*



వాతావరణం కలుషితం కాకుండా అందరం పర్యావరణ పరిరక్షణే ధ్యేయం కృషి చేద్దామని మండల పంచాయతీ అధికారి ధూపాటి భిక్షం రాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో స్వచ్ఛహైసేవా కార్యక్రమంలో భాగంగా మేరా దేశ్ మేరా మట్టి కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డితో కలిసి నిర్వహించారు. ర్యాలీ నిర్వహించి పురవీధుల నుండి మట్టిని సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ హితం కోరే ప్రతి ఒక్కరూ వాతావరణం, గాలి,నీరు మట్టి కలుషితం చేయవద్దన్నారు సీనియర్ అసిస్టెంట్ తాటి శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి రాజేంద్రకుమార్, పంచాయతీ సిబ్బంది,ప్రజలు, పాల్గొన్నారు.

# న్యాయమైన సమస్యలనుపరిష్కరించాలి

*మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*



తక్కువ వేతనంతో ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న తమకు ఉద్యోగ భద్రతతో పాటు జూనియర్ అసిస్టెంట్ క్యాడర్ పేస్కేలు వర్తింప చేయాలని, అరోగ్య భద్రత, అరోగ్య భీమా సౌకర్యం, మహిళా అపరేటర్లకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, అర్హులైన వారికి కారుణ్య నియామకం నిబంధన వర్తింప చేయాలని డిమాండ్లతో ఈ పంచాయతీ అపరేటర్లు కె.మౌనిక, కె.నాగేంద్రచారి,పి.పృద్వితేజలు కోరారు. ఈ మేరకు సోమవారం ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మికి వినతిపత్రాన్ని అందజేశారు.




# టిఎస్పిఎస్సి బోర్డుని రద్దు చేయాలి

*మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*



టిఎస్పిఎస్సి బోర్డుని వెంటనే రద్దు చేసి మెగా డిఎస్సి ప్రకటించాలని మిర్యాలగూడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్.అజారుద్దీన్ డిమాండ్‌చేశారు. గ్రూప్–1 పరీక్ష రద్దును ఖండిస్తూ సోమవారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ అసెంబ్లీలో ప్రకటించిన మేరకు 13 వేల పై చిలుకు ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి మెగా డిఎస్సి ప్రకటించాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు నిరుద్యోగ భృతి చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్‌ఉపాధ్యక్షులు షేక్ సికిందర్, యువజన కాంగ్రెస్ నాయకులు బాలాజీనాయక్, ఇమ్రాన్, అశోక్, సురేష్‌యాదవ్, ఫయాజ్, శ్రీనివాస్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సుందర్‌నగర్‌లో అన్నదానం

*మిర్యాలగూడ క్రైం,సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణంలోని 18వ వార్డు సుందర్‌నగర్‌లో గుంజ శంకర్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గణేషుని వేడుకలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా సోమవారం భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌తో కలిసి అయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రులను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి వేడుకను చేస్తూ సంస్కృతి సాంప్రదాయాలను రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, రాంబాబు, గుంజ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

*త్రిపురారం,25సెప్టెంబర్,ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పని చేస్తామని జెడ్పీటిసి ధనావత్ భారతి అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 4.20 లక్షలరూపాయల జిల్లా పరిషత్ నిధులతో నిర్మించనున్న మీటింగ్ హాల్‌కు వైద్యాధికారి డాక్టర్ ఆర్. శంకర్‌తో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల సౌకర్యార్థం ఈ హాల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దనావత్ బాస్కర్ నాయక్, ముడిమాళ్ల బుచ్చిరెడ్డి అనుముల శ్రీనివాస్‌రెడ్డి ,ఏఈ గార్లపాటి వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ పిబి.శ్రీనివాస్, చిలుముల శీను , తదితరులు పాల్గొన్నారు.

# గణపతి ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి

**సూర్యాపేట, సెప్టెంబర్25(ప్రభాతవార్త):**

అన్నదానం మహాదానమని గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. వినాయక చవితి నవరాత్రి వేడుకలలో భాగంగా విద్యానగర్ లోని మధు ట్రావెల్స్ వద్ద 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, కౌన్సిలర్ పాషా, బూర బాల సైదులు గౌడ్ లను సన్మానించారు. అనంతరం అన్నదానం అన్నప్రసాద వితరణను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. గణేష్ ఉత్సవాలనుభక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించి, నిమజ్జనం కార్యక్రమం పోలీసు శాఖ వారి సూచనల మేరకు జరుపుకోవాలని రాబోయే ఎన్నికలలో మూడో పర్యాయం ఏర్పడేది కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వమేనని సూర్యాపేటలో మూడో పర్యాయం శాసనసభ్యులు గా గుంటకండ్ల జగదీష్ రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధించబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. వార్డ్ ప్రజలు మరోదఫా కౌన్సిలర్ గా పావని కృపాకర్ ను గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు పట్టణాన్ని గతంలో ఎన్నడు లేని అభివృద్ధిని ఆచరణలో చేసి చూపించిన ఘనత మంత్రికే దక్కిందని అన్నారు. 45 వార్డ్ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ మంచి సేవా దృక్పథం ఉన్న కౌన్సిలర్ అని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సమాజాభివృద్ధికి ఎంతో సేవ చేస్తారని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, బట్టల వర్తక సంఘం పట్టణ అధ్యక్షుడు బిఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్, కౌన్సిలర్ తాహెర్ పాషా, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు గౌడ్, నూకల వెంకట్ రెడ్డి, రావికొండ శ్రీనివాస్, 45 వ వార్డు అధ్యక్షుడు కుక్కడపు సాలయ్య, బీసీ సెల్ అధ్యక్షుడు కుక్కడపు భిక్షం, మధు ట్రావెల్స్ ప్రొప్రైటర్ మధు, బజ్జూరి శ్రీనివాస్, సంగిశెట్టి వెంకటేష్, మృదులాగర్ కళ్యాణ్, సందీప్ పాల్గొన్నారు.



# నేడే సూర్యాపేట ఐటీ హబ్ జాబ్ మేళా

**సూర్యాపేట, సెప్టెంబర్25(ప్రభాతవార్త):**

టాస్క్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా కు సర్వం సిద్ధం సూర్యాపేట లోని సదాశివ రెడ్డి ఫంక్షన్ హాల్లో జాబ్ మేళా కు పూర్తయిన ఏర్పాట్లు ఉదయం 9: 00నుండి 5:00 గంటల వరకు కొనసాగనున్న నియామక ప్రక్రియ తొలి విడుతలో 300 నుండి 400 మంది ఉద్యోగాల భర్తీరూ. 2లక్షల నుంచి రూ. 25 లక్షల వరకు ప్యాకేజీముందుకు వచ్చిన 17 ఐటీ యాజమాన్యాలుజాబ్ మేళా లో పాల్గొనేందుకు ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్న 4వేల మంది విద్యార్థులు రెండో వారంలో ఐటీ హబ్ ప్రారంభోత్సవం నెరవేరనున్న మంత్రి జగదీష్ రెడ్డి ఎన్నికల వాగ్దానం. సూర్యాపేట అనతి కాలంలోనే ఐటీ రంగంలో అద్భుత ప్రగతి సాధించిన రాష్ట్ర ప్రభుత్వం నేడు సూర్యాపేట జిల్లాల్లోనూ సాఫ్ట్‌వేర్ కొలువుల కల్పనకు కృషి చేస్తున్నది. ఐటీ జాబ్ అంటే బెంగళూరుకో, హైదరాబాద్ వరకో వెళ్లే పని లేకుండా స్థానికంగానే ఉపాధి అవకాశాలు సృష్టిస్తున్నది. ఐటీ హబ్ అనేది బీటెక్ చదివిన ప్రతీ విద్యార్థి కల. 2018 ఎన్నికల సందర్భంగా సూర్యాపేట నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఈ ఐటీ హబ్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు కల్పించాలనే ఆలోచనతో ఐటి మంత్రి కేటీఆర్ సహకారం తో సూర్యాపేట జిల్లాలో పుట్టి పెరిగి ఇతర దేశాల్లోని పలు పరిశ్రమల్లో స్థిరపడ్డ వారిని మంత్రి జగదీష్ రెడ్డి అభ్యర్థించడంతో వారు ఇక్కడి యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు సిద్ధమయ్యారు. ఇక్కడ నిర్మించే ఐటీ హబ్ నుంచి వారిని మానిటరింగ్ చేస్తూ తమ పనులు చేయించుకొని వేతనం ఇస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో మన సూర్యాపేట యువతకు, స్థానికంగా నిర్మించిన హబ్‌లోనే కొలువులు రానున్నాయి. ఇందుకు రేపు జిల్లా కేంద్రంలోని సదాశివ రెడ్డి ఫంక్షన్ హాల్లో అర్హత కలిగిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేసేందుకు (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ డెవలప్ మెంట్) టాస్క్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. సొంత గడ్డపై మమకారంతో. ఎదిగిన కొద్ది ఒదిగి ఉండటంతోపాటు ఉన్న ఊరు కన్నతల్లిని మర్చిపోవద్దు అనేది పెద్దలు చెప్పిన మాట. దానిని మన జిల్లా పారిశ్రామిక వేత్తలు ఆచరిస్తూ స్థానిక యువత ఉద్యోగాల కల్పనకు ముందుకు వచ్చారు. ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి ఇతర దేశాల్లో పెద్ద పారిశ్రామిక వేత్తలుగా ఎదిగిన వారిని టాస్క్ గుర్తించగా వారిని కాంటాక్ట్ అయిన మంత్రి జగదీష్ రెడ్డి ఇక్కడ యువతకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. ఆ మేరకు 17 కంపెనీల ప్రతినిధులుసూర్యాపేట ఐటీ హబ్‌లో ఉద్యోగాలు కల్పించాలని నిర్ణయించి జాబ్‌మేళాకు సిద్ధమయ్యారు. జాబ్ మేళాలో అభ్యర్థుల ఎంపిక జరుగనుండగా అక్టోబర్ రెండు న మంత్రి కేటీఆర్‌చే ఐటీ హబ్ ప్రారంభించనున్నారు. ఐటీ హబ్‌లో కొలువు కొట్టాలంటే 2019 నుంచి 2023 విద్యా సంవత్సరం వరకు ఏదైనా టెక్నికల్ డిగ్రీలో 50శాతం మార్కులతో పట్టా పొంది ఉండాలి. ఆయా కంపెనీలు నిర్వహించే టెస్టుల్లో తమ పనితీరును కనబరచాల్సి ఉంటుంది. మేనేజర్ స్థాయి నుంచి టెక్నికల్ డెవలపర్ వరకు పలు హోదాల్లో ఈ ఉద్యోగాల కల్పన ఉండనుండగా ఏడాదికి కనిష్ఠంగా రూ. 2లక్షల నుంచి గరిష్ఠంగా రూ. 25 లక్షల వరకు ఇవ్వనున్నారు. అమెరికా నుంచి వచ్చే 17 కంపెనీల ప్రతినిధులు స్వయంగా ప్రతి అభ్యర్థిని ఇంటర్వ్యూ చేసి ఎంపిక చేయనున్నారు. ఎంపిక తర్వాత వెంటనే జాయినింగ్ చేసుకొని పక్షం రోజుల్లోనే విధుల్లో చేరే విధంగా ఆదేశాలు ఇవ్వనున్నారు. ఇందులో 300 మంది తో ప్రారంభమై రెండు వేల మంది జిల్లా వాసులకే ఉద్యోగాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. యువత జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలి: మంత్రి జగదీష్ రెడ్డిరేపు సూర్యాపేట లో టాస్క్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నాం. అర్హులైన వారు హాజరై తమ ప్రతిభను చూపించి ఉద్యోగాలు పొందాలి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ప్రభుత్వం ఓ వైపు సర్కారు ఉద్యోగాలకు నోటిఫికేషన్ వేస్తూనే మరో వైపు ఇలాంటి ఉద్యోగాల కల్పన కోసం చర్యలు తీసుకుంటున్నది. ఐటి పరిశ్రమ సూర్యాపేట రావడం , ఈ ప్రాంతపు రూపు రేఖలే మారిపోనున్నాయి.. వచ్చే మూడేళ్లలో లో హైదరాబాద్ తరువాత ఐటి రంగంలో సూర్యాపేట నే అనుకునే విధంగా ఐటి మంత్రి కేటీఆర్ సహకారంతో, ఐటి రంగాన్ని అభివృద్ధి చేస్తాను.

# శ్రీ లక్ష్మీ గణపతి హోమం వల్ల సకల శుభాలు

**సూర్యాపేట, సెప్టెంబర్25(ప్రభాతవార్త):**

వినాయక నవరాత్రుల సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 45వ వార్డులో గండూరి పావని కృపాకర్ ఆధ్వర్యంలో గణపతి హోమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ గణపతి హోమం, రుద్ర హోమం, నవగ్రహ హోమం, మహాలక్ష్మి హోమం లను వేద పండితులు పులి నర్సింహ మూర్తి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాక్షాత్తు శ్రీ మహా విష్ణువు హోమ రూపంలో భక్తుల కోరిన కోరికలు నెరవేర్చుతారని తెలిపారు. జపం పారాయణం కన్నా యజ్ఞం చేయటం వల్ల 100 రెట్ల ఫలితాలను ఇస్తుందన్నారు. జిల్లా టిఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్ మాట్లాడుతూ వేద పురాణాల్లో యజ్ఞ యాగాదులకు విశేషమైన ఫలితాలు లభిస్తాయని తెలిపారన్నారు. విశేషమైన ఏకాదశి రోజున హోమాలు నిర్వహించుకోవడం వలన భగవంతుని అనుగ్రహం లభిస్తుందన్నారు. పూర్ణాహుతి ని ఘనంగా నిర్వహించారు. ఈ యజ్ఞం లో పాలవరపు హరిప్రసాద్, పోతుగంటి మల్లికార్జున్, ఉప్పల రమేష్, గొట్టిముక్కల ఉమారెడ్డి, మదన్ మోహన్ రావు, మంచికంటి శ్రీనివాసు, డాక్టర్. కూరపాటి శ్రీనివాసు, మర్రూల రంజిత్ రెడ్డి, గోదవర్తి పాపారావు, చేజెర్ల రవీందర్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు.



## సూర్యాపేట వార్త

# వానరానికి అంత్యక్రియలు

**మోతె, సెప్టెంబర్ 25, (ప్రభాతవార్త):**

వానరానికి మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో సోమవారం శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు. గ్రామంలో గుట్టపై కుక్కల దాడిలో వానరం మృతిచెందగా, మృతి చెందిన వానరాన్ని గ్రామంలోకి తీసుకురాగా, యువకులు వానరానికి ప్రత్యేక పూజలు నిర్వహించి టపాసులు కాల్చుతూ ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు. గ్రామస్తులు వారిని అభినందించారు.



# ప్రతి ఇంటికి సంక్షేమ పథకం

**మోతె, సెప్టెంబర్ 25, (ప్రభాతవార్త):**



తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందుతుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో నూతనంగా నిర్మించిన సబ్ సెంటర్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. దూర ప్రాంతాలకు వెళ్లకుండా ప్రజలకు వైద్యం సులభంగా, ఖర్చు లేకుండా అందే విధంగా ప్రభుత్వం మండలంలోని గ్రామాల్లో సబ్ సెంటర్లు ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించి వైద్యం అందిస్తుందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది శాలువాతో సన్మానించారు. ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ హర్షవర్ధన్, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, బారాస మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ ఆరే లింగారెడ్డి, సహకార సంఘం చైర్మన్ కొండపల్లి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికి గొర్రెలను పంపిణీ చేయాలి

**నూతనకల్ 25 (ప్రభాతవార్త)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కుల వృత్తుల సంక్షేమ పథకంలో భాగంగా యాదవులకు ఇచ్చే గొర్రెల పంపిణీ అర్హులైన వారందరికి అం దజేయాలని కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు నాగం స ుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ఏడికి యాదవ సంఘం నాయకులతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. మండల పరిధిలోని లింగంపల్లిలో ప్రభుత్వానికి డిడిలు చెల్లిం చినప్పటికి 25 మందికి గొర్రెలను పంపిణీ చేయలేదని వెంటనే సంబంధిత అధికారులు స్పందించి రాజకీయాలకతీతంగా లబ్దిదారులకు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఉప్పుల పాపయ్య యాదవ్, అశోక్ యాదవ్, ప్రసాదరావు, సతీష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలోని వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో ధృవపత్రాల పంపిణీ

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదగిరిగుట్ట మండల కేంద్రంలో జిల్లా యువజన, క్రీడల శాఖ యాదాద్రి భువనగిరి జిల్లా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం యాదగిరిగుట్ట నందు ప్రభుత్వ విఫ్ ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యురాలు గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి, వృత్తి నైపుణ్య శిక్షన కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న నాలుగవ ఐదవ, ఆరవ, ఏడవ బ్యాచ్‌లకు సంబంధించిన కంప్యూటర్ కోర్స్, బ్యూటీషియన్ టైలరింగ్, మొబైల్ రిపేరింగ్, డొమెస్టిక్ ఎలక్ట్రిషన్ కోర్సులలో ఉత్తీర్ణత పొందిన శిక్షకులకు ధృవపత్రాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విఫ్ ఆలేరు నియోజకవర్గం శాసనసభ్యురాలు గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ .. యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం నందు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన కోసం సంకల్పంతో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని నాలుగు సంవత్సరాల క్రితం యాదగిరిగుట్ట పట్టణం నందు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ యొక్క వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం నందు కంప్యూటర్ కోర్స్ బ్యూటిషన్ టైలరింగ్ మొబైల్ రిపేరింగ్ డిమెస్టిక్ ఎలక్ట్రిషన్ ఐదు ట్రేడులలో తద్వారా శిక్షణ పొందిన నిరుద్యోగ యువతకు సెట్విన్ ద్వారా పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణత పొందిన శిక్షకులకు ధృవపత్రాలను పంపిణీ చేసి వారికి ఉద్యోగాలు పొందే విధంగా వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం పనిచేస్తుందని, శిక్షణ కేంద్రం ద్వారా ఉపాధి కల్పనతో పాటు స్వయం ఉపాధి పొందుతున్నారని, ఇప్పటి వరకు ఈ శిక్షణ కేంద్రం ద్వారా 780 మంది శిక్షణ తీసుకున్నారని, మహిళలు బ్యూటిషన్



కోర్సు ద్వారా స్వయం ఉపాధిని పొందవచ్చునని, త్వరలో యాదగిరిగుట్ట నిరుద్యోగ యువతకు ఉద్యోగ మేలా నిర్వహిస్తామని శిక్షణ కేంద్రానికి పూర్తి స్థాయి సొంత భవనాన్ని నిర్మిస్తామని మహిళలు స్వయం ఉపాధి పొందే విధంగా మరిన్ని కోర్సులను ప్రవేశపెడతామని, ఈ అవకాశాన్ని యాదగిరిగుట్ట ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, కార్మిక శాఖ ద్వారా భవన నిర్మాణ కార్మికుల పిల్లలకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నామని భవిష్యత్తులో మహిళలు సొంతంగా ఎంటర్ప్రెనర్‌గా ఎదగాలని మాట్లాడారు. అనంతరం శిక్షణ పొందిన శిక్షకులచే వారి యొక్క అభిప్రాయాన్ని వినడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి కే.ధనుంజనేయులు, యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ సుధామహేందర్‌గౌడ్, శిక్షణ కేంద్రం సిబ్బంది గుజ్జరి మురళి, ఫ్యాకల్టీ కైసర్ రేణుక, రాజశేఖర్, శిక్షణ తీసుకుంటున్న శిక్షకులు పాల్గొన్నారు.




# ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో కేసిఆర్ దిష్టిబొమ్మ దహనం

వలిగొండ, ప్రభాతవార్త :

మండల కేంద్రంలో సోమవారం ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో వలిగొండ పట్టణ కేంద్రంలో రాజీవ్ గాంధీ చౌరస్తాలో కాలేజీ విద్యార్థులతో ధర్నా నిర్వహించారు. భువనగిరి నియోజకవర్గ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు బొల్లెపల్లి వినయ్ మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పెండింగ్‌లో 5, రూ.300ల కోట్ల ఫీజు రియంబర్స్‌మెంట్స్‌లో ప్రభుత్వం



విఫలమైందని, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నియోజకవర్గ స్థాయిలో ఉద్యమాలు నిర్వహిస్తామని కోరారు. ఈ కార్యక్రమంలో సాయి, ఉదయ్, అరుణ్, అనిల్, సుమన్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలంతా భక్తి భావంతో మెలగాలి

మోటకొండూర్, ప్రభాతవార్త :



ప్రజలంతా భక్తిభావంతో మెలగాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యెల్లంల సంజీవరడెడ్డి అన్నారు. రాజీవ్‌నగర్‌లోని రాజీవ్ యూత్ ఆధ్వర్యంలో గత 39 సంవత్సరాలుగా పూజలందుకుంటున్న అదేవిదంగా ఈ సంవత్సరం గణపతి నవరాత్రి ఉత్సవంలో భాగంగా సోమవారం యెల్లంల సంజీవరెడ్డి పాల్గొని వేదపండితులు మణికంఠ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాజీవ్ యూత్ ఆధ్వర్యంలో యేల్లంల సంజీవరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నెమ్మని సుబ్రహ్మణ్యం, భాస్కరుని రఘునాధరాజు, గంధమల్ల జహంగీర్, అనంతుల నవీన్‌రెడ్డి, శీల బాలకృష్ణ, బుగ్గ శ్రీనివాస్, గౌతమ్‌రాజ్, బోయిని ఝాన్సీ, వంగపల్లి మహేందర్, రాజీవ్‌యూత్ సభ్యులు కొరటి కంటి విజయ్‌కుమార్‌గౌడ్, కొప్పుల శ్రీనివాస్‌రెడ్డి, బచ్చ శ్రీశైలం, నందాల మహేష్, లోడే రాజు, కొరటికంటి మహేష్, లోడే మహేష్, కొరటికంటి శ్రీకాంత్, యూత్ సభ్యులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# 67వ జిల్లా స్థాయి స్కూల్‌గేమ్స్ వాలీబాల్‌పోటీల్లో వలిగొండ ప్రథమస్థానం

వలిగొండ, ప్రభాతవార్త :



జిల్లా కేంద్రం భువనగిరిలో జరుగుతున్న 67వ జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్‌లో బాలికల విభాగం వలిగొండ జట్టు గెలిచి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు గంజి చండీదాస్, చందారపు నర్సింహా, ఎక్కల దేవి మల్లికార్జున్, స్వామిరాజ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వంటవార్పుతో మధ్యాహ్న భోజన వంట కార్మికుల నిరసన

భువనగిరి ప్రభాతవార్త:

మధ్యాహ్న భోజన వంట కార్మికులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు, పెంచిన వేతనాలు వెంటనే వారి అకౌంట్‌లలో జమ చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోరేటి రాములు, ఎండీ.ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మధ్యాహ్న భోజన వంట కార్మికులకు రావలసిన బకాయిలు చెల్లించాలని రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయుసీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవదిక సమ్మెలో భాగంగా 5వ రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు వంటవార్పు చేసి అక్కడే భోజనాలు చేసి ప్రభుత్వానికి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గోరేటి రాములు, ఎండి.ఇమ్రాన్‌లు మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన వంట కార్మికులకు పెంచిన వేతనాలు, పెండింగ్ బిల్లులు నేటికి చెల్లించకుండా కేవలం జీఓలకే పరిమతమైందని వారు ఆరోపించారు. ప్రభుత్వం నూతన జీవో జారీ చేసి దసరా నుండి టిఫిన్ పెట్టాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది, కానీ వారికి ఎంత




వేతనం ఇస్తారో ప్రస్తుతం తెలుపలేదని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన జీవో ప్రకారం కార్మికుల వంటలు చేయాలంటే కనీసం ప్రతి కార్మికునికి రూ.26వేలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, మధ్యాహ్న భోజన వంట కార్మికుల జిల్లా అధ్యక్షురాలు బాగుల వసంత, ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, ఉపాధ్యక్షులు జిన్న కృష్ణ, నిర్మల, సంధ్య, లక్ష్మి, స్వప్న, శ్యామ్, అనసూర్య, వాణి, కృష్ణవేణి, లలిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి కంప్యూటర్, డిజిటల్ క్లాసులపై శ్రద్ధ వహించాలి

వలిగొండ, ప్రభాతవార్త :

ప్రతి విద్యార్థి కంప్యూటర్, డిజిటల్ క్లాసులపై, వృత్తి విద్యా కోర్సులపై శ్రద్ధ వహించాలని జిల్లా ఇంటర్ మీడియట్ విద్యా అధికారిని రమణి అన్నారు. సోమవారం స్థానిక శ్రీవెంకటేశ్వర్లు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కళాశాల నిర్మాణ దాత కంపూటర్‌ల దాత అందించే కంప్యూటర్ స్వీకరణ కార్యక్రమం ప్రిన్సిపల్ లక్ష్మీకాంత అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని మాట్లాడుతూ .. ఈ ప్రాంత ప్రజలు చాలా అదృష్టవంతులని, వారికి ఎన్ఆర్ఐ పైళ్ల మల్లారెడ్డి, సాధన దంపతుల సహకారం ఎంతో గొప్పదని, కళాశాలకు ఇంత పెద్ద బిల్డింగ్ నిర్మించి, అధ్యాపకులను ఏర్పాటు చేసి విద్యనందించిన గొప్ప వ్యక్తి అని, ఇప్పుడు విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం కావాలని, కంప్యూటర్‌లు అదించడం అభినందనీయమని అన్నారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకుని విద్యార్థులు తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రామాంజాచార్యులు, ఆలేరు ప్రిన్సిపల్ సీ.హెచ్.ప్రభాకర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ఉచిత మెగా వైద్య శిబిరాం

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో సర్పంచ్ రమావత్ మంజుల మహేందర్ నాయక్ ఆధ్వర్యంలో మెడిసిటి హాస్పిటల్ మేడ్చల్ వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలతో పాటు చెవి, ముక్కు, గొంతు, వరిబీజము, బీజకుట్టు, గడ్డలు, కనతులు, థేరాయిడ్ గడ్డలు, గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు గుర్తించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్లు మనీస్, సృష్టి, సుమన, నిఖీత మార్కెటింగ్ సత్యనారాయణ, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు అందుకున్న సంధిల రాజు గౌడ్

తుర్కపల్లి ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో ట్రస్మా ఆధ్వర్యంలో గురుపూజోత్సవం సందర్భంగా తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని విశ్వ భారత్ గ్లోబల్ స్కూల్‌లో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న సందిల రాజు గౌడ్‌ను ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డును డీఈఓ నారాయణరెడ్డి చేతులమీదుగా అందజేశారు. అనంతరం ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్స్ దశరథ గౌడ్ మాట్లాడుతూ.. రాజు గౌడ్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం అభినందనీయమని అన్నారు. ఉపాధ్యాయులు కిరణ్‌కుమార్, బాలకృష్ణ, ఇమ్మడి రాధ, తునికి సంతోషి, లావణ్య, శైలజ, రాజేశ్వరి పాల్గొన్నారు.



# మహిళ రిజర్వేషన్ బిల్లు ప్రధానమంత్రి మహిళల ఓట్ల కోసం చేసిన బిల్లు

హుజూర్‌నగర్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

భారత జాతీయ మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో హుజూర్‌నగర్‌టౌన్ కౌన్సిల్ సమావేశం దేవరం సుజాత అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మహిళ సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు సృజన మాట్లాడుతూ కేంద్రం పార్లమెంట్‌లో మహిళ రిజర్వేషన్ బిల్లు ఆమోదించామని చంకలు కొట్టుకుంటున్న బిజెపి ప్రభుత్వం ఎన్నికల ఎత్తుగడతోనే మహిళ బిల్లును తీసుకు వచ్చామని తీసుకు వచ్చామని, మహిళల ఓట్ల కోసం మహిళ బిల్లునుపాస్ చేశామని చెప్పుకోవడానికి ఓట్లు వేయించుకోవడానికి ఉపయోగపడే బిల్లు, మహిళ బిల్లు గత 30 సంవత్సరాల నుండి గీతా ముఖర్జీ ఆధ్వర్యంలోపార్లమెంట్‌లో ఎంపిగా 7 సంవత్సరాలుగా వరుసగా పోటీ చేసి మహిళ బిల్లు అమలు కమిటీలో చైర్మన్‌గా పనిచేసిన గీతా ముఖర్జీ ఆమె పోరాటం విలువ వెలకట్టలేనిదని, జాతీయస్థాయిలో అన్ని రాష్ట్రాలలో, జిల్లాలలో విస్తృతంగా మహిళల ప్రజాభిప్రాయ సేకరణ చేసి, సంతకాల సేకరణ చేసి, నిరాహారదీక్షలు చేసి చాలా ఉద్యమాలు చైతన్యపరిచి మహిళల హక్కుల కోసం, మహిళల రక్షణ కోసం, ఆస్తి హక్కు కోసం పోరాటం రూపకర్తగా ఉన్నటువంటి గీతా ముఖర్జీ పేరు పెట్టకపోవడం శోచనీయమని మహిళ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఆవేదన వ్యక్తం చేసింది. రాబోయే ఎన్నికలలో



మహిళలు పార్లమెంట్‌లో కూర్చొనే అవకాశం కల్పించాలి. అపుడే మహిళల సాధికారతకు, మహిళల హక్కులకు మహిళల రక్షణకు ఉపయోగపడుతుంది కానీ మహిళ బిల్లునుఉద్యమాలు చైతన్యపరిచి సాధించుకుంటామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరిగిపోతుంది, అంగట్లో సరుకుల ధరలు పెరిగిపోతున్నాయి. సామాన్యుడు పోషకాహారం తినే పరిస్థితి లేదు. పిల్లలను చదివించుకునే పరిస్థితిలేదు. కేంద్రంలో బిజెపి, తెలంగాణలో బిఆర్ఎస్ ఆడుతున్న నాటకానికి రాష్ట్రంలో బిఆర్ఎస్‌కు, కేంద్రంలో బిజెపికి తగిన బుద్ధి చెపుతామని భారత జాతీయ మహిళ సమాఖ్య డిమాండ్ చేస్తుంది. ఈ సమావేశానికి సూర్యపేట జిల్లా మహిళ సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లీశ్వరి, హుజూర్‌నగర్‌టౌన్ కార్యదర్శి ఎల్లావుల ఉమ, దేవరం లక్ష్మి, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 1న సాగర్ నీటిని విడుదల చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

అక్టోబర్ 1వ తేదీన నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలని లేని ఎడల 2వ తేదీ నుండి నీటి విడుదలకు రైతు ఉద్యమాన్ని ఉధృతంచేస్తామని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ అన్నారు. సోమవారం పట్టణంలోని వర్తక సంఘం భవనంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పోజు సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఎడమ కాలువకు శాశ్వతంగా నీటిని సరఫరా చేయుటకు మూసీ నదిపై చెక్ డ్యాం నిర్మించి లిఫ్ట్‌ల ద్వారా అనుసంధానం చేయాలన్నారు. మద్దతు ధరల గ్యారంటీ చట్టం గురించి రాత పూర్వకంగా రైతులకు ప్రధాని ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారన్నారు. అందుకే రైతాంగం తిరిగి ఉద్యమాన్ని ప్రారంభించడానికి సమాయత్తమై అక్టోబర్ 3వ తేదీన లకింపూర్ కేరి దుర్ఘటనకు నిరసనగా జిల్లా కేంద్రాలలో సంయుక్త కిసాన్ మోర్చ



ఆధ్వర్యంలో నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీని తక్షణమే అమలు చేసి రైతులకు కొత్త రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డా వెంకటయ్య, బొల్లు ప్రసాద్, అన్నెం పాపిరెడ్డి,పొనుగుపాటి వాసుదేవరావు, మామిడి నర్సయ్య, పుట్టపాక అంజయ్య, ముక్కా వీరబాబు, శ్రీనివాసరెడ్డి, కోటిరెడ్డి, పార్వతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చెరువులు, కుంటలు కబ్జాకు గురి కాకుండా చూడాలి

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

సూర్యపేట జిల్లాలో 23 మండలాల్లో చెరువులు, కుంటలు కబ్జాకు గురవుతున్నాయని వాటిని గుర్తించి వెంటనే ట్రాన్స్ తెప్పించాలని మత్స్యకార్మిక సంఘ రాష్ట్ర అధ్యక్షులు శీలం శ్రీను కోరారు. సోమవారం ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు మత్స్యకార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా శీలం శ్రీను మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో మత్స్య పారిశ్రామిక అభివృద్ధికి సంక్షేమానికి ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో రూ.5 వేల కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రతి మత్స్యకార సొసైటికి రూ.10లక్షలు, మహిళ సొసైటికి రూ.5లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించి సొసైటీలు స్వతంత్ర్యంగా వృత్తి వ్యాపారం చేసుకోవడానికి ప్రభుత్వం సాయం అందించాలన్నారు. మత్స్య వృత్తిలో అకస్మాత్తుగా



ప్రమాదాలలో మరణించిన వారికి రూ.10లక్షలు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మేకనబోయిన శేఖర్, పోసనబోయిన హుస్సేన్, శ్రీను, నర్సింహారావు, సైదులు, అసేన్‌మియా, దస్తగిరి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి

త్రిపురారం,25సెప్టెంబర్,ప్రభాతవార్త:

తక్కువ వేతనంతో ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న తమకు ఉద్యోగభద్రత, జూనియర్ అసిస్టెంట్ క్యాడర్ పేస్కేల్,ఆరోగ్యభద్రత, ఆరోగ్య భీమా, మహిళ ఆపరేటర్లకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు,అర్హులైన వారికి కారుణ్య నియామక నిబంధన తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్లతో ఈ పంచాయతీ ఆపరేటర్లు మంజుల ,కలకొండ శివకృష్ణ, మణికంఠలు కోరారు. ఈ మేరకు సోమవారం ఎంపిడివో ఆర్. అలివేలుమంగకు వినతి పత్రం అందజేశారు. ఎంపివో ధూపాటి భిక్షంరాజు,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు కోడిరెక్క రాజేందర్ తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్యే సైదిరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలి

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

రానున్న అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే సైదిరెడ్డిని అధిక మెజార్టీ ఓట్లతో గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి కోరారు.



సోమవారం పట్టణంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన 32 బూత్‌ల కమిటీల ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి చేరే విధంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే సైదిరెడ్డి చేసిన అభివృద్ధే వచ్చే ఎన్నికలలో గెలిపిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండా బ్రహ్మరెడ్డి, కుక్కడపు గురవయ్య, ఇమ్రాన్, రామలింగారెడ్డి, కెఎల్ఎన్.రెడ్డి, దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, జక్కుల నాగేశ్వరరావు, నర్సింగ్ వెంకటేశ్వర్లు, యరగాని గురవయ్య, మీసాల కిరణ్, దొంగరి మంగమ్మ, గుండా ఫణికుమారి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## వైభవంగా సామూహిక సత్యదేవుని వ్రతాలు

మేళ్ళచెరువు సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



స్థానిక శ్రీవాసవి భవన్ ఆవరణలో సోమవారం గణపతి నవరాత్రుల ఉత్సవ కార్యక్రమాలలో భాగంగా సామూహిక శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు వైభవంగా జరిగాయి. దాసా మధుసూదన్‌రావు సామ్రాజ్యలక్ష్మి, మోటమర్రి లక్ష్మికాంతారావు సామ్రాజ్యలక్ష్మి, కొప్పురావూరి నాగరాజు సంధ్య, నాళ్ల రామారావు రూప, ఆకి రామకోటేశ్వరరావు నీలావతి పీటలపై ఆశీనులు కాగా సత్యదేవుని వ్రతాలు, గణపతి హోమములు, అభిషేకములు, శ్రీవాసవి మాత అమ్మవారికి అష్టోత్తర శతనామ కుంకుమార్చనలు, అన్నప్రసాదవితరణ, విశేష అర్చనుల, పూజలు, హారతులు, వివిధ పూజా కార్యక్రమాలను సుదర్శనం ప్రసాదాచార్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాల సందర్భంగా అన్నదానం

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



నేరేడుచర్లలోని జాన్‌పహాడ్ రోడ్డులో ఆర్‌కె.కాంప్లెక్స్ వద్ద నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాల సందర్భంగా సోమవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భారీ స్థాయిలో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమంలో పట్టణం నుండే కాకుండా పరిసర ప్రాంత గ్రామాల భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, రైతు సమన్వయ సమితి మండల చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చల్లా శ్రీలతారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన వెంకటరెడ్డి, గ్రంధాలయ అభివృద్ధి కమిటిచైర్మన్ గుర్రం మార్కండేయ, చెరువు సంఘం చైర్మన్ పేరబోయిన వీరయ్య, కౌన్సిలర్లు బచ్చలకూరి ప్రకాశ్, షేక్ బాషా, అలక సరిత, లలితా భరత్, వేమూరి నాగమణి, రణపంగ నాగయ్య, పట్టణ టిడిపి అధ్యక్షుడు పొనుగోటి జంగారావు, నిర్వాహకులు రాచకొండ నాగేంద్ర, పశ్య వెంగళరావు, అయిత సుమంత్, నాగండ్ల వెంకటేశ్వరరావు, పిన్నెల్లి మల్లేశ్వరరావు, కిశోర్, రాచకొండ శోభ, రాచకొండ సరిత, నాయకులు పాండునాయక్, ఆకారపు వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి సుందరయ్య, నక్క రమాదేవి, కుంకు శ్రీనివాసరావు, చిన్నయ్య, తుమ్మలూరు సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడి వద్ద కంకుమార్చన

తిరుమలగిరి 25 ప్రభాతవార్త

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకునికి మహిళలు సోమవారం కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



# అభివృద్ధి సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

*శాలిగౌరారం 25 ప్రభాతవార్త*

అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సిఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో గృహలక్ష్మి లబ్దిదారులకు పథకం మంజూరు పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. నిరుపేదల సొంతింటి కల నెరవేరాలనే లక్ష్యంతో సిఎం కెసిఆర్ గృహలక్ష్మి పథకాన్ని తీసుకువచ్చారని అన్నారు. సిఎం కెసిఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను సైతం అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గంట లక్ష్మమ్మ రాములు, జడ్పిటిసి ఎర్ర రణీలా యాదగిరి, పిఏసిఎస్ చైర్మెన్ తాళ్లూరి మురళి, మార్కెట్ చైర్మెన్ మామిడి తేజస్విని, మార్కెట్ వైస్ చైర్మెన్ శేఖర్‌బాబు, వైసిపి కందుల అనిత, శాలిగౌరారం సర్పంచ్ బట్ట హరిత వీరబాబు, ఎంపిటిసి జోగు సైదమ్మ



శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్, మామిడి సర్వయ్య, చామల మహేందర్‌రెడ్డి, కట్ట వెంకటరెడ్డి, గుండా శ్రీనివాస్, కిరణ్‌కుమార్ యాదవ్, కృష్ణ, తహసీల్దార్ పాల్‌సింగ్, ఎంపిడిఓ రేఖల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి నిరంతర ప్రక్రియ , ఎమ్మెల్యే కిషోర్

*అడ్డగూడూరు 25 ప్రభాతవార్త*

గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంఆర్ గార్డెన్‌లో అడ్డగూడూరు మండలానికి చెందిన 238 మంది లబ్దిదారులకు గృహలక్ష్మి పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికి గూడు కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి నియోజకవర్గానికి 3000 ఇండ్లు మంజూరు చేశారని ఆయన తెలిపారు. ఈ పథకం గ్రామాలలో దశలవారీగా లబ్దిదారులను ఎంపిక చేస్తామని ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు. మొదటగా పునాది దశలో లక్ష, మరో లక్ష రూపాయలు గోడలు కట్టిన తర్వాత, మూడో దఫా స్లాబ్ పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు మొత్తం మూడు లక్షల రూపాయలు ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. మహిళలు కెసిఆర్‌కు అండగా ఉండాలని ఆయన కోరారు. అనంతరం మానాయికుంట-గురజాల గ్రామాల మధ్య 18 కోట్లతో నూతనంగా



నిర్మించిన వంతెనను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అంజయ్య, జడ్పిటిసి జ్యోతి అయోధ్య, సహకార బ్యాంక్ చైర్మెన్ పొన్నాల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు త్రివేణి దుర్గయ్య, సుభద్ర, నాయకులు మహేంద్రనాథ్, ఆంటోని, జనార్ధన్‌రెడ్డి, విద్యాసాగర్, అరవింద్, పరమేష్, తహసీల్దార్ శేషగిరిరావు, ఎండిపిఓ చంద్రమౌళి, ఆర్ అండ్ బి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

*తిరుమలగిరి 25 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండల కేంద్రంలోని తొర్రూర్ రోడ్డులోని వినాయక మండపం వద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మంద పద్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, కోశాధికారి గాదరబోయిన సురేష్, రామచంద్రన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రామాలయం గేటు విరాళం

*నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*

నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ ్వర్యంలో క్లబ్ సభ్యుడు ఉప్పల లక్ష్మారెడ్డి హుజూర్‌నగర్ రోడ్డులోని అయోధ్య రామాలయం గేటుకు రూ.12 వేలు వెచ్చించి విరాళంగా అందించగా నేడు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నీతిమయ సమాజ నిర్మాణం ఆధ్యాత్మికతతో సాధ్యమని అన్నారు.ఈ కార్య క్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, జోన్ చైర్మన్ ఎడవెల్లి సత్యనారాయణరెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, కార్యదర్శి జిలకర రామస్వామి, మాజీ అధ ్యక్షులు పోరెడ్డి శ్రీరాంరెడ్డి, సుంకర క్రాంతికుమార్, ఎంజెఎఫ్ కట్ట శ్రీనివాసరెడ్డి, సభ్యులు గుండా సత్యనారాయణ, బోనగిరి అంజయ్య, గంట రంగారెడ్డి, పొలిశెట్టి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.




## ఆర్థికసాయం అందజేత

*నూతనకల్ 25 ప్రభాతవార్త*

మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామానికి చెందిన ముశం పెద్ద సత్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందగా తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సర్పంచ్ చూడి లింగారెడ్డి 50 కేజీల బియ్యం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పన్నాల సైదిరెడ్డి రూ.5 వేలు, గ్రామశాఖ అధ్యక్షుడు తాడూరి సైదులుగౌడ్ 25 కేజీల బియ్యాన్ని ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జటంగి వెంకన్న, గుండు లింగయ్య, చౌగాని లింగయ్య, మట్టపల్లి వెంకన్న, జటంగి మల్లయ్య, శ్రీహరి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సహపంక్తి భోజనం

*నూతనకల్ 25 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో శ్రీశ్రీ గణేష్ నవరాత్రి ఉత్స వాల సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద సోమవారం 8వ రోజు గణనాథుడికి గణపతి హోమం, అంగ పూజ, కుంకుమార్చన, పుష్పార్చన, అష్టోత్తర శతనామావళి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం విద్యార్థులకు సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేశారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆధ్యాత్మిక భావనను పెంపొందింపజేయడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి, రాజేశ్వరి, రామన్న, రమేష్, సాయిరాం, యశ్వంత్, వీరన్న, రాము, శ్రీలత, మౌనిక, రాజేశ్వరి, శృతి, జ్యోత్స్న, సునిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## తుంగతుర్తి




## కోలాటం మహిళలకు చీరలు అందజేత

*తిరుమలగిరి 25 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలోని మొండిచింత తండాలో కోలాటం వేసే మహిళలకు తెలంగాణ ఉద్యమకారులు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ సోమవారం చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మామిడాల సర్పంచ్ కరుణాకర్, కోలాటం మహిళలు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌నగర్‌లో అన్నదాన కార్యక్రమం

*తిరుమలగిరి 25 ప్రభాతవార్త*




తిరుమలగిరి మున్సిపాల్టీలోని అంబేద్కర్‌నగర్‌లో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, సంకేపల్లి నరోత్తంరెడ్డి, మహేశ్వరం సందీప్‌నేత, కందుకూరి బాబు, త్రిశూల్, జగన్, పవన్, కిషోర్‌రెడ్డి, రమేష్, గణేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ దివస్‌పై ప్రతిజ్ఞ

*తిరుమలగిరి 25 ప్రభాతవార్త*



స్వచ్ఛత హీ సేవ, ఇండియన్ లీగ్ సఫాయి మిత్ర సురక్ష పివిర్‌లో భాగంగా మున్సిపాల్టీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులతో స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్ వార్డు ఆఫీసర్స్, బిల్ కలెక్టర్స్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద చెరువును పరిశీలించిన మున్సిపల్ వైస్ చైర్మెన్

*తిరుమలగిరి 25 ప్రభాతవార్త*

తిరుమలగిరి మున్సిపాల్టీలోని వినాయక నిమజ్జనం సందర్భంగా పెద్ద చెరువును, చెరువు కట్ట మెట్లను మున్సిపల్ వైస్ చైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిమజ్జన సమయంలో భక్తులకు ఏలాంటి ఇబ్బంది జరగకుండా ఏర్పాట్లు చేయనున్నామని తెలిపారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మించనున్న ప్రహారీగోడను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్ పెక్టర్ లక్ష్మణ్, మధు, త్రిశూల్, అంజయ్య, కిషోర్‌రెడ్డి, జగన్ తదితరులు పాల్గొన్నారు.



# టిఎస్‌పిఎస్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి కమిటీని పూర్తిగా తొలగించాలి

**- బిఎస్‌పి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి**

*నల్లగొండటౌన్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 33 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుందని టిఎస్‌పిఎస్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి కమిటీని పూర్తిగా తొలగించి గ్రూప్ వన్ పరీక్షల నిర్వహణపై సిబిఐ ఎంక్వయిరీ చేపట్టాలని, అవినీతికి పాల్పడిన వారు ఎంతటి వారినైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిఎస్‌పి రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకటేష్ అన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు టిఎస్‌పిఎస్‌సిపై హైకోర్ట్ రద్దు చేసిన విషయమై అన్ని జిల్లాల కలెక్టరేట్‌ల ముట్టడి పిలుపు మేరకు నల్లగొండ బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పూదరి సైదులు ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూడి రాజు మాట్లాడుతూ టీఎస్‌పిఎస్‌సిలో రాజకీయ జోక్యాన్ని నివారించాలని, తెలంగాణ నిరుద్యోగులకు భరోసా కల్పించి పరీక్ష రాసిన ప్రతి అభ్యర్థికి రూ.లక్ష ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జ్‌లు ఆదిమల్ల గోవర్ధన్, పంబాల అనిల్, ఉపాధ్యక్షులు కోడిభీం ప్రసాద్, ప్రధాన కాయ్యదర్శి కత్తుల కాన్సీరాం, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వంటపాక యాదగిరి, మహిళ నాయకురాలు పోకల ఎలిజబెత్, గోస్కొండ కవిత, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు ఆందోజు శంకరాచారి, మేడి ప్రియదర్శిని, అంకెపాక శ్రీనివాస్, కొల్లోజు వినోదచారి, రమావత్ రమేష్ నాయక్, క్రాంతికుమార్, జిల్లాలోని అన్ని నియోజకవర్గ అధ్యక్షులు పాల్గొన్నారు.






# బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు

*చిట్యాలరూరల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు నియ మితులయ్యారు. ఈమేరకు కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్‌రెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. గతంలో ఆయన ఏబీవీపీ జాతీయ కార్యదర్శిగా, బీజేవైఎం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రెండు పర్యాయాలు పనిచేశారు.ఆలేరు నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండు పర్యాయాలు పోటీచేశారు. విద్యార్థి దశలో ఏబీవీపీ నాయకుడిగా ఉస్మానియా యూనివర్సిటీలో అనేక జాతీయవాద ఉద్యమాలు నిర్వహించారు.సైద్ధాంతిక సంఘర్షణలో రాడికల్స్, నక్సలైట్లతో పోరాడి నిలిచి వేలాది మంది కార్యకర్తలకు స్ఫూర్తిగా నిలిచారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించారు. సుదీర్ఘ కాలంగా పార్టీలో పనిచేస్తూ అనేక బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ అధిష్టానం అప్పగించిన పదవీ బాధ్యతతో మరింత బాధ్యత పెరిగిందన్నారు.రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తానన్నారు.తన నియామకానికి సహకరించిన రాష్ట్ర,జాతీయ నాయకులు ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కాసం నియామకం పట్ల బీజేపీ నాయకుల హర్షం.. మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన డా. కాసం వెంకటేశ్వర్లు బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా నియమితులైన సందర్భంగా ఆపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేపూరి రవీందర్, నియోజకవర్గ కన్వీనర్ మైల నరసింహ, నాయకులు మాస శ్రీనివాస్, చికిలంమెట్ల అశోక్, పొట్లపల్లి నరసింహ, కూరెళ్ల శ్రీను, కన్నెబోయిన మహాలింగం, పల్లె వెంకన్న, జయారపు రామ కృష్ణ, గుండాల నరేష్, జిట్ట కృష్ణ, కోళ్ల. స్వామి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# రైతు రుణమాఫీ చేయాలని కలెక్టర్‌కు వినతి

**- బ్యాంకు అధికారుల నిర్లక్ష్యంపై చర్యలు చేపట్టాలి**

**- అఖిలపక్ష నాయకుల డిమాండ్**

*మునుగోడు సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2018 అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రూ.లక్ష వరకు పంట రుణాలను మాఫీ చేస్తానని ప్రకటించి ఆ రుణాలను ప్రభుత్వం గత కొద్ది రోజులుగా మాఫీ చేస్తున్నారు. కానీ కొంపెల్లి కెనరా బ్యాంక్‌లో పంట రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ కావడం లేదని సోమవారం మండలపరిధిలోని కొంపెల్లి గ్రామ సర్పంచ్ జాల వెంకటేశ్వర్లు అఖిలపక్ష నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ తమ బా ్యంక్ ఖాతాలో రుణమాఫీ డబ్బులు జమ అయినట్లుగా ఫోన్ ద్వారా మెసేజ్‌లు వచ్చాయనిఅన్నారు. బ్యాంకుకు వెళ్లి అడిగితే తమ ఖాతాలో రుణమాఫీ డబ్బులు జమ కాలేదని అధికారులు మోసం చేస్తున్నారన్నారు. కెనరా బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే రైతు రుణమాఫీ జరగడంలేదని వెంటనే విచారణ జరిపి బ్యాంక్ అధికారులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెల్మకన్నె సర ్పంచ్ వెంకటరెడ్డి, ఎంపిటిసి చాపల మారయ్య, నాయకులు మక్కిన అప్పారావు, ఎడ్ల రామలింగం, వివిధ గ్రామాల రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగుల జీవితాలను రోడ్డుకీడ్చిన ప్రభుత్వం

**...ఏబివిపి**

*దేవరకొండ ,25సెప్టెంబర్,ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరివల్ల రెండవసారి గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష రద్దు చేసి నిరుద్యోగుల జీవితాలను ప్రభుత్వం రోడ్డుకీడ్చిందని ఏబివిపి కార్యవర్గ సభ్యులు యలమల గోపిచంద్ అన్నారు.స్థానికంగా సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిదంగా తెలంగాణ రాష్ట్ర పేపర్ లీకులతో,పరీక్షల రద్దుతో మొదటి స్థానంలో నిలిచిందని అన్నారు. ఈ ప్రభుత్వానికి ఉద్యోగాల భర్తీ చేయాలనే ఉద్దేశం లేదని, నిరుద్యోగలు ఆశలపై నీళ్లు చల్లుతూ వారిపట్ల శాపంగా మారిందని అన్నారు. లక్షలాదిమంది జీవితాలతో చెలగాటం ఆడే రాష్ట్ర ప్రభుత్వానికి ఇక పరిపాలించే నైతిక బాధ్యత లేదన్నారు.ఈ కార్యక్రమంలో గుర్రం ఈశ్వర్, అభినవ్, తులసిరామ్, తదితరులు పాల్గొన్నారు.

# అన్నిదానాల్లో కెల్లా అన్నదానం మహాదానం

**ఎంపిపి ముత్తిలింగయ్య, జడ్పీటిసి బలరామ్**

*కట్టంగూర్,సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*



అన్నిదానాల్లో కెల్లా అన్నదానం మహాదానమని ఎంపిపి జెల్లా ముత్తి లింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్‌లు పేర్కొన్నారు. సోమవారం రాత్రి మండల కేంద్రంలోని కలిమెర రోడ్డులో రాకింగ్ యూత్ వద్ద ఏర్పాటు చేసిన గణేషుని వద్ద వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు,బిఆర్ఎస్ మండల నాయకులు పెద్ది బాలనర్సింహ గౌడ్ అలివేలు దంపతులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ రాచకొండ యాదయ్య, బిఆర్ఎస్ యువ నాయకులు పోగుల సాయికుమార్, పోగుల అంజయ్య, మద్దెల వెంకన్నగౌడ్, యర్కల మల్లేష్‌గౌడ్, ఇట్టెమల్ల వెంకన్న, పోగుల తిరుమలేష్‌గౌడ్, అంతటి రమేష్, ఏర్పుల వెంకటేష్, ఏర్పుల తిరుమలేష్, అరుణ్‌కుమార్‌చారి, పెద్ది మహేష్, కటికం రాజు తదితరులు పాల్గొన్నారు.

# అరుదైన గౌరవం దక్కించుకున్న నర్రా ప్రవీణ్ రెడ్డి

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*

నార్కట్‌పల్లి మండలానికి చెందిన కవి, నవలా రచయిత, ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు సాహిత్య పరిశోధకులు నర్రా ప్రవీణ్ రెడ్డికి అరుదైన గౌరవం దక్కింది.సాహిత్య రంగంలో విశిష్ట సేవలందిస్తున్న దిగ్గజ సాహితీ వేత్తలు పాల్గొనే "రైటర్స్ మీట్" అధినేత మహమ్మద్ ఖదీర్ బాబు నిర్వహిస్తున్న సెప్టెంబర్ కథనోత్సవానికి ఆయన హజరయి రెండు రోజుల సమావేశాలలో 'వచన రచనలు, వర్ధమాన రచయితల ధృక్పథం' అనే అంశంపై ప్రసంగించి అట్టి విషయాలను తన 'పొత్తి ' నవలలో పొందు పరిచిన విషయాన్ని వివరించి అందరి మన్ననలను పొందారు. జహీరాబాదులో జరిగిన ఈ సమావేశాలలో పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ పలువురు ఆయనను అభినందిచారు.ప్రవీణ్ రెడ్డిని అభినందించిన వారిలో ప్రముఖ సాహితీ వేత్తలు డా॥కూరెళ్ళ విఠలాచార్య, జనభారతి సంస్థ అధ్యక్ష కార్యదర్శులు చొల్లేటి బ్రహ్మాచారి, రాధారపు భిక్షపతి, మోతుకూరు శ్రీనివాస్, కృష్ణయ్య, తదితరులు ఉన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న ఎద్దుల పట్టివేత

*కట్టంగూర్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*



అక్రమంగా ఎద్దులను తరలిసు ్తన్న వాహనాన్ని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు కట్టంగూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ రాజు వెల్లడించారు. ఈమేరకు ఎస్ఐ అందించిన వివరాల ప్రకారం శ్రీకాకుళం జిల్లా నుండి హైదరాబాదుకు నాలుగు ఆవులు తొమ్మిది ఎద్దులను అక్రమంగా ఒక బొలెరో వాహనంలో తరలిస్తుండగా కట్టంగూర్ పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా పట్టుబడినట్లు తెలిపారు. పట్టుబడి చేసి అందులో ఉన్న ఇద్దరు వ్యక్తులు పల్లపాటి లచ్చ బాబు,కుర్ధన శ్రీను,వాటి యజమాని పై కేసు నమోదు చేసి బొలెరో వాహనమును సీజ్ చేశామని,ఆవులు, ఎద్దులను గోశాలకు తరలించినట్లు తెలిపారు.

# మానవతావాది పండిత్ దీన్‌దయాళ్

*చిట్యాలరూరల్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*



సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాళ్ ఏకాత్మత మానవతా వాది అని ఆయన సిద్ధాంతాలు కొనసాగిస్తూ భారతీయ జనతా పార్టీ ముందుకు వెళ్తోందని ఆపార్టీ చిట్యాల మండల ప్రధానకార్యదర్శి బొడిగె లక్ష్మయ్యగౌడ్ అన్నారు.మండలంలోని గుండ్రాంపల్లిలో జన్ సంఘ్ వ్యవస్థాపక సభ్యుడు, అంత్యోదయ వ్యవస్థాపకుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని బీజేపీ బూత్ అధ్యక్షులు నర్సింగ్ వెంకటేశంగౌడ్, రాచకొండ నరేష్, గరిషె లింగస్వామి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారు మాట్లాడారు. ఈకార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు గరిషె నరేష్, సీనియర్ నాయకులు పాపని వాసుదేవ్, గరిషె ఎల్లయ్య, మైల పరమేష్, సోమగోని నరసింహ, గోపగోని శ్రీనివాస్, రాచకొండ మల్లేష్, పెద్దగోని అంజన్ కుమార్, బండ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే వీరేశం పరామర్శ

*కట్టంగూర్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*

మండలకేంద్రానికి జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు రెడ్డిపల్లి సాగర్ మాతృమూర్తి రెడ్డిపల్లి ముత్తమ్మ మృతిచెందడంతో ఆమె కుటుంబసభ్యులైన రెడ్డిపల్లి సాగర్, సైదులు, మనోహర్, వీరస్వామిలను సోమవారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు.ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి, ఎంపిటిసి 2 మాద యాదగిరి, నాయకులు పెద్ది యాదగిరి, ఐతగోని నర్సింహ, మిట్టపల్లి శివ, గడుసు సుధీర్‌రెడ్డి, మర్రి రాజరత్నం, ఐతగోని సైదులు తదితరులు ఉన్నారు.

## పోలీస్ గ్రీవెన్స్‌లో పలు ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పి కె. అపూర్వరావు

### ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

### బాధితులకు సత్వరన్యాయం జరిగే విధంగా పనిచేయాలి



**ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ:** ప్రతి సోమవారం ప్రజలకు సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 25 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈరోజు వచ్చిన ఫిర్యాదులు భూ సమస్యలు, భార్యభర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన ఫిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్‌శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరేకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు.

# గణేష్ నిమజ్జనం

## ప్రశాంతవాతావరణంలో జరుపుకోవాలి

### గట్టి పోలీసు బందోబస్తు.. ఎస్పి రాజేంద్రప్రసాద్



**ప్రభాతవార్త సూర్యాపేట :** ఈ నెల 27న నిర్వహించే గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఈ మేరకు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పి రాజేంద్రప్రసాద్ తెలిపారు. నిమజ్జన ప్రాంతాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సంబంధిత అధికారులతో సమన్వయపర్చుకొని ముందస్తుగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. క్రేన్లు, గజ ఈతగాళ్లను, అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో మినిట్యాంక్ బండ్ వద్ద గణేష్ నిమజ్జన ప్రదేశంలో లైటింగ్, గజ ఈతగాళ్లు అందుబాటులో ఉంటారన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కల్గకుండా ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. గణేష్ శోభాయాత్రకు సంబంధించి అన్ని మార్గాల్లోను ఫోటోగ్రాఫీ, వీడియోగ్రఫీలు చేయిస్తున్నట్లు ఎస్పి తెలిపారు. అత్యవసర సమయాల్లో 100కు ఫోన్ చేయాలన్నారు. శోభాయాత్రలో డిజెలు నిషేధమన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల పేరుతో అంతరాయం కల్గించవద్దన్నారు. మతసామరస్యానికి ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. పుకార్లను సృష్టించవద్దని లోతట్టు ప్రాంతాల్లో దిగవద్దని విద్యుత్ తీగలను గమనిస్తూ ముందుకు సాగాలని, బాణాసంచా కాల్చుడాన్ని నిషేధించినట్లు ఎస్పి తెలిపారు. వాహనాలుమంచి కండిషన్‌లో ఉండాలని గణేష్ విగ్రహాలను పోలీసు సూచనల మేరకు నిమజ్జనం చేయాలన్నారు. ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సెల్ఫీలు దిగవద్దని చెరువులు, కాల్వల వద్ద జాగ్రత్తగా ఉండాలని ఆయన తెలిపారు. శోభాయాత్ర సందర్భంగా యువత, విద్యార్థులు ఆదర్శంగా ఉండాలని గొడవలకు తావివొద్దని ఒకరికొకకు పోటీ పడకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలనిఎస్పి సూచించారు.

## ఓటర్ జాబితా పారదర్శకంగా, పకడ్బందీగా రూపొందించాలి : కె.నిర్మల



**ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ:** సాధారణ ఎన్నికల నిర్వహణకు ఓటర్ జాబితా పారదర్శకంగా, పకడ్బంధీగా రూపొందించాలని ఎన్నికల అధికారులను ఓటర్ జాబితా పరిశీలకురాలు ప్రభుత్వ సంస్థల శాఖ కార్యదర్శి కె.నిర్మల కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ చాంబర్‌లో జిల్లాఎన్నికల అధికారి, ఓటర్ నమోదు అధికారులు, సహాయ ఓటర్ నమోదు అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కల్పించాలన్నారు. నియోజకవర్గాల వారీగా అత్యధికంగా ఓటర్ నమోదు చేసిన పోలింగ్ కేంద్రాలను, ఓటర్ల తొలగింపు జరిగిన పోలింగ్ కేంద్రాల రిపోర్టులను, సంబంధిత ఫైల్స్‌ను ఆమె పరిశీలించారు. ఆయా పోలింగ్ కేంద్రాలలో జరిగిన మార్పులపై మరోసారి సరి చూసుకోవాలని ఆమె అధికారులకు సూచించారు. అక్టోబర్ 4న తుది ఓటర్ జాబితా విడుదల తరుణంలో తప్పులు లేకుండా ఓటర్ జాబితా తయారు చేయాలని ఆమె తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో ఆరునియోజకవర్గాలు ఉన్నట్లు ఆయా నియోజకవర్గాలకు మొత్తం 1766 పోలింగ్ స్టేషన్‌లు, సెప్టెంబర్ 17నాటికి 1402718 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. 1766 మంది బిఎల్‌ఓలు, 177 సూపర్వైజర్లు, 179 సెక్టార్ అదికారులు, 179 పోలీస్ సెక్టోరల్ అధికారులు నియమించామని తెలిపారు. ఏప్రిల్ 1 నుండి సెప్టెంబర్ 19 వరకు జిల్లాఓ ఓటర్ నమోదు మార్పులు, చేర్పులకు మొత్తం 141536 దరఖాస్తులు వచ్చాయని 112150 పరిష్కరించినట్లు తెలిపారు. ఈ నెల 28లోగా పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఓటర్ నమోదు అధికారులు, సహాయ ఓటర్ నమోదు అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను సత్వరం పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్



**ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలు, వినతులు అధనపు కలెక్టర్లు హేమంత్ కేశవ్ పాటిల్ జె.శ్రీనివాస్‌లతో కలిసి కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వసానతరని అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 93 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని తెలిపారు. ఈకార్యక్రమంలో డిఎఫ్ఓ రాజశేఖర్, శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఓటర్ల నమోదు దరఖాస్తులు వెంటనే పూర్తి చేయాలి

### వీడియోకాన్ఫరెన్స్‌లో ఎన్నికల అధికారి వికాస్‌రాజ్



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారుల దృశ్యం

**ప్రభాతవార్త సూర్యాపేట :** పెండింగ్ ఓటర్ల నమోదు దరఖాస్తును వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, లోకేష్‌కుమార్‌లతో కలిసి ఆయన రాష్ట్రస్థాయి అధికారులతో నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఆగస్టు 31 నాటికి మంజూరు చేసిన ఓటరు కార్డులను ముద్రించి పంపిణీ చేయాలన్నారు. విద్యాసంస్థల్లో ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ పోటీలను నిర్వహించాలన్నారు. రెండవ ఓటరు జాబితా సవరణలో భాగంగా వచ్చిన దరఖాస్తులను నిర్దేశిత సమయంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించాలన్నారు. రాష్ట్రంలో ఎన్నికల సన్నద్ధతను పరిశీలించేందుకు భారత ఎన్నికల కమిషన్ పరిధిలో అక్టోబర్ 3 నుంచి మూడు రోజుల పాటు రాష్ట్రంలో పర్యటిస్తారని తెలిపారు. జిల్లా స్థాయిలో తయారుచేసి జిల్లా ఎన్నికల సన్నద్ధత ప్రణాళికలో భాగంగా ఆరు ఓటర్ల కంటే అధికంగా ఉన్న ఇండ్ల ధృవీకరణ, ఓటరు జాబితా నుంచి తొలగించిన పేర్ల ధృవీకరణ, ఫోటో సిమినర్ ఎంట్రీ తొలగింపు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్ల ధృవీకరణ వివరాలు నమోదు చేయాలన్నారు. ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ వివరాలు పేర్కొనాలని అన్నారు. ఓటరు జాబితా సవరణలో భాగంగా ఫాం -6,7,8 కింద వచ్చిన దరఖాస్తులు నమోదు చేయాలన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి గుర్తించిన పోలింగ్ కేంద్రాల వివరాలను, వెబ్‌క్యాస్టింగ్‌కై గుర్తించిన పోలింగ్ కేంద్రాలు, మహిలా పోలింగ్ కేంద్రాలు, ఇవిఎం, వివిప్యాట్ల లభ్యత, రిసెప్షన్ సెంటర్, కౌంటింగ్ సెంటర్ ఏర్పాట్ల వివరాలు సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రతి జిల్లాలో పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుంటూ భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం క్లిష్టమైన పోలింగ్ కేంద్రాల ప్రతిపాదన రూపొందించాలని అంతర్‌రాష్ట్ర సరిహద్దు సమన్వయ నిమిత్తం సమావేశం నిర్వహించాలన్నారు. జిల్లాల్లో గత ఐదు సంవత్సరాలుగా ఓటర్ల జాబితా సవరణపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశాల అప్‌డేట్ కాపీలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఎస్.వెంకట్రావు, అదనపు కలెక్టర్లు సిహెచ్.ప్రియాంక, ఎ.వెంకట్‌రెడ్డి, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తమ్ కుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ధైద రవీందర్



**నకిరేకల్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :**

హుజూర్ నగర్‌లోని మాజీ టిపిసిసిఅధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు,నల్లగొండ పార్లమెంట్ సభ్యులు, ఏఐసిసి సెంట్రల్ ఎలక్షన్ కమిటి సిఈసి సభ్యులు నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డిని సోమవారం హుజూర్ నగర్ క్యాంప్ ఆఫీసులో కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి ధైద రవీందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. వీరితోపాటు మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, కేతేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంపసాటి శ్రీనివాస్‌యాదవ్, యండి.యూసుఫ్,చెనగోని రాజశేఖర్‌గౌడ్, పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.